వాస్తవాలు పలుకు

# DD9 వార్త

తెలుగు దినపత్రిక

TE TL/26/A2635

హైదరాబాద్ | సంపుటి : 03 | సంచిక:110 | 02-09-2026 బుధవారం | పేజీలు: 08 | వెల 3/-




## రామగుండంలో రాజ్‌ఠాకూర్ జోరు!

- వెయ్యి రోజుల ప్రజాపాలనకు జన జాతర.. 1,500 మందితో భారీ ర్యాలీ






### 'ఫీజు' బకాయిలు తక్షణం

# విడుదల చేయాలి

- మాజీ మంత్రి హరీష్‌రావు డిమాండ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 1 :** ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థ అని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెలలు గడుస్తున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్‌రావు శనివారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. గత రెండున్నరేళ్లుగా నిధులు విడుదల కాకపోవడంతో ప్రైవేట్ డిగ్రీ,

మిగతా 2వ పేజీలో..

### క్రిటికల్ మినరల్స్‌పై

# తెలంగాణ ఫోకస్



2

### తెలంగాణ కాంగ్రెస్‌లో

# వరుస పరిణామాలు



### హస్తినలో రేవంత్–వేణుగోపాల్ భేటీ

- కొండా సురేఖ, చిన్నారెడ్డి వ్యవహారాలపై చర్చ
- నామినేటెడ్ పదవుల భర్తీపై కసరత్తు
- కేబినెట్ విస్తరణపైనా ఆసక్తికర పరిణామాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** తెలంగాణ కాంగ్రెస్‌లో చోటుచేసుకుంటున్న వరుస పరిణామాలు అంతుచిక్కని రాజకీయానికి దారితీస్తున్నాయి. ఓవైపు కొండా సురేఖ, చిన్నారెడ్డి వ్యవహారాలపై పార్టీ క్రమశిక్షణా కమిటీ నివేదికలు, మరోవైపు మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీపై అధిష్ఠానం కసరత్తు నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయం హస్తినకు చేరింది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఆయన నివాసంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

**రాష్ట్ర రాజకీయాలపై చర్చ**

కేసీ వేణుగోపాల్‌తో సమావేశంలో తెలంగాణలో తాజా రాజకీయ పరిణామాలు, ప్రభుత్వ పనితీరు, పార్టీ వ్యవహారాలు, నామినేటెడ్ పదవుల భర్తీ, పార్టీ బలోపేతం వంటి అంశాలపై చర్చించినట్లు సమాచారం. రాబోయే రోజుల్లో పార్టీ అనుసరించాల్సిన రాజకీయ వ్యూహంపైనా ఇరువురు నేతలు మాట్లాడినట్లు తెలుస్తోంది.

**కొండా సురేఖ వ్యవహారం**

మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో నెలకొన్న వివాదం, దానిపై టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ సమర్పించిన నివేదిక అంశాలు భేటీలో ప్రధానంగా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. సురేఖపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న అంశంపై అధిష్ఠానం స్థాయిలో కసరత్తు కొనసాగుతున్నట్లు సమాచారం. సురేఖకు కూడా కేసీ వేణుగోపాల్‌ను కలిసేందుకు అపాయింట్‌మెంట్ లభించినట్లు

మిగతా 2వ పేజీలో..

## యధావిధిగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్

- సింగిల్ బెంచ్ తీర్పుపై హైకోర్టు స్టే



**హైదరాబాద్, సెప్టెంబర్ 1 :** కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. పథకాల అమలుపై సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను సీజే ధర్మాసనం రద్దు చేసింది. పథకాలపై స్టే విధించడాన్ని సవాల్ చేస్తూ ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీలుపై హైకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ పథకాల నిమిత్తం ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో..



2

### కాంగ్రెస్ దాడి సంస్కృతిపై 'సడక్ సే సదన్ తక్' పోరు

- రాచందర్ రావుతో బీజేపీ నితిన్ నబీన్ ఫోన్ సంభాషణ

### నర్సు శిరీష కుటుంబానికి

# ప్రభుత్వం అండ



- బాధిత కుటుంబానికి మంత్రి సీతక్క పరామర్శ

**కొత్తగూడెం, సెప్టెంబర్ 1:** తుక్కుగూడలో దారుణ హత్యాచారానికి గురైన నర్సు ఉకే శిరీష కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ

మిగతా 2వ పేజీలో..



## తెలంగాణలో వర్షా ల లోటు

- మూడు నెలల్లో 20 శాతం తక్కువ వర్షపాతం
- ఆగస్టులో ఏకంగా 42 శాతం లోటు
- మూడు నెలల్లో 20 శాతం తక్కువ వర్షపాతం
- ఆగస్టులో ఏకంగా 42 శాతం లోటు
- 19 జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు
- సెప్టెంబర్‌పైనే రైతుల ఆశలు
- ఉష్ణోగ్రతలు 4 డిగ్రీల వరకు పెరిగే అవకాశం

2

### మైనారిటీ మహిళల ఆర్థిక

# బలోపేతానికి కృషి

- మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల
- లబ్దిదారులకు మహిళా యోజన చెక్కుల పంపిణీ



2

ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. మేడ్చల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, హజ్ కమిటీ సభ్యుడు మహమ్మద్ ముజుబుద్దీన్, మైనారిటీ ఫైనాన్స్ చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.



2

### 'శుద్ధీకరణ' పేరిట దళిత ఆత్మగౌరవంపై దాడి

- ఉత్తరాఖండ్ ఘటనపై మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం

### మహిళలు మిలిటెంట్ పోరాటాలకు

# సిద్ధం కావలి

- దేశంలో బీజేపీ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలలో పూర్తిగా విఫలం అయినాయి
- రేపులు అత్యాచారాలు హత్యలు కుల వివక్షకు కేరాఫ్ గా బీజేపీ పాలిత ప్రాంతాలు
- మహిళలకు పూర్తి రక్షణ అభివృద్ధి కావాలంటే మహిళా ముఖ్యమంత్రి ఏకైక మార్గం



3

## అంతుచిక్కని కాంగ్రెస్
# పార్టీ పరిణామాలు

**మొదటిపేజీ తరువాయి**

అంశాలు భేటీలో ప్రధానంగా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. సురేఖపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న అంశంపై అధిష్ఠానం స్థాయిలో కసరత్తు కొనసాగుతున్నట్లు సమాచారం. సురేఖకు కూడా కేసీ వేణుగోపాల్‌ను కలిసేందుకు అపాయింట్‌మెంట్ లభించినట్లు తాజా పరిణామాలు సూచిస్తున్నాయి.

**చిన్నారెడ్డి అంశంపైనా**

పార్టీ సీనియర్ నేత, ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి వ్యవహారం కూడా అధిష్ఠానం పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆయనపై వచ్చిన ఆరోపణలు, పార్టీకి ఇబ్బందికరంగా మారిన పరిణామాల నేపథ్యంలో క్రమశిక్షణా చర్యలపై చర్చ జరుగుతున్నట్లు సమాచారం. సురేఖతో పాటు చిన్నారెడ్డి విషయంలోనూ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

**రాజగోపాల్ రెడ్డి ఢిల్లీ మంత్రాంగం**

ఇదే సమయంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా ఢిల్లీకి చేరుకోవడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చకు దారితీసింది. మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో తనకు అవకాశం కల్పించాలని అధిష్ఠాన పెద్దలను కోరేందుకు ఆయన ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కేబినెట్ విస్తరణపై ఇప్పటికే పలువురు ఆశావహులు అధిష్ఠానం పెద్దలను కలిసేందుకు ఢిల్లీ బాట పట్టినట్లు సమాచారం.

**తదుపరి నిర్ణయాలపై ఉత్కంఠ**

ఒకే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి, కొండా సురేఖ, రాజగోపాల్ రెడ్డి సహా పలువురు కీలక నేతలు ఢిల్లీలో ఉండటం తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక మార్పులపై ఊహాగానాలకు తెరతీసింది. సురేఖ, చిన్నారెడ్డి వ్యవహారాలతో పాటు మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీపై అధిష్ఠానం తీసుకునే నిర్ణయాలపైనే ఇప్పుడు పార్టీ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

## 'ఫీజు' బకాయిలు తక్షణం
# విడుదల చేయాలి

**మొదటిపేజీ తరువాయి**

పీజీ కళాశాలలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయని హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో 960గా ఉన్న ప్రైవేట్ డిగ్రీ కళాశాలల సంఖ్య ప్రస్తుతం 650కి పడిపోయిందని, ఇప్పటికే సుమారు 310 కళాశాలలు మూతపడ్డాయని తెలిపారు. అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బందికి 5 నుంచి 10 నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ డిగ్రీ & పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు తమను కలసి వినతిపత్రం అందజేశారని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ఉన్నత విద్య దూరమయ్యే ప్రమాదం ఏర్పడిందని ఆయన హెచ్చరించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం పెద్ద నోట్ల రద్దు, కరోనా కష్టకాలంలోనూ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆపలేదని, తొమ్మిదిన్నరేళ్లలో రూ.19,500 కోట్లు విడుదల చేసిందని గుర్తుచేశారు.

**అసెంబ్లీని స్తంభింపజేస్తాం**

ఎలక్షన్ మేనిఫెస్టోలో పాత బకాయిలు పూర్తిగా చెల్లిస్తామని చెప్పి మూడు బడ్జెట్లు మారినా ఇప్పటికీ దాదాపు రూ.10,000 కోట్ల బకాయిలు పెండింగ్‌లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, ప్రతీ విద్యాసంవత్సరం నిర్ణీత గడువులోగా నిధులు విడుదల చేసేలా శాశ్వత విధానాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. బకాయిలు విడుదల చేయకపోతే వచ్చే అసెంబ్లీ సమావేశాలను స్తంభింపజేస్తామని హరీష్‌రావు హెచ్చరించారు.

## యథావిధిగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్

**మొదటిపేజీ తరువాయి**

2014 నుంచి జారీ చేసిన 8 జీవోలను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్‌గోపాల్ వ్యక్తిగత హోదాలో దాఖలు చేసిన పిటిషన్‌లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంతో పథకాల అమలును నిలిపివేస్తూ సింగిల్ జడ్జి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ 2014 నుంచి అమలవుతున్న సంక్షేమ పథకాలపై పిటిషన్ దాఖలైందన్నారు. ఈ పథకాల అమలు పిటిషనర్‌పై ఎలాంటి ప్రభావం చూపడంలేదని, అతని హక్కులకూ భంగం వాటిల్లలేదని, అంతేకాక పథకం లబ్ధిదారు కూడా కాదని అన్నారు. ఇది ప్రజాప్రయోజన వ్యాజ్యం కాదన్నారు. షాదీ ముబారక్ లాంటి పథకాన్ని సుప్రీంకోర్టు అనుమతించిందని, అలాంటిదే కల్యాణలక్ష్మి పథకమని చెప్పారు. ఈ పిటిషన్ సింగిల్ జడ్జి వద్ద విచారణార్హం కాదని, ప్రభుత్వ విధాన నిర్ణయాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించే పరిధి ఈ డివిజన్ బెంచ్‌కు ఉందని అన్నారు. పథకం అమలుపై ఉన్న మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరారు. ఏజీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం స్టేను ఎత్తివేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## 'శుద్ధీకరణ' పేరిట దళిత
# ఆత్మగౌరవంపై దాడి

**హైదరాబాద్, సెప్టెంబర్ 1:**

ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగించిన వేదికను శుద్ధి చేయడం కోట్లాది దళితుల ఆత్మగౌరవంపై జరిగిన ఘోర దాడి అని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఖర్గే ప్రసంగించిన వేదికపై శ్రీరామ్ సేన సభ్యులు 'శుద్ధీకరణ' నిర్వహించడాన్ని అంటరానితనానికి మరో రూపంగా అభివర్ణిస్తూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపై ఉత్తమ్ మండిపడ్డారు. తప్పు చేసిన వారిని పక్కన పెట్టి సామాజిక అన్యాయాన్ని ప్రశ్నించిన రాహుల్‌పై కేసులు పెట్టడం ప్రజాస్వామ్యాన్ని, న్యాయాన్ని తలకిందులు చేయడమేనని విమర్శించారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్నది కాంగ్రెస్‌బీజేపీల మధ్య అధికార పోరాటం కాదని, రాజ్యాంగ సమానత్వానికి, సామాజిక వివక్షకు మధ్య జరుగుతున్న సైద్ధాంతిక సంగ్రామమని మంత్రి అభివర్ణించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రతిపక్షాలను భయపెట్టేందుకు వ్యవస్థలను రాజకీయ ఆయుధాలుగా వాడుతున్నారని ఆరోపించారు. ఎన్ని ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినా రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం సాగిస్తున్న పోరాటాన్ని అడ్డుకోలేరని స్పష్టం చేశారు. వేదికలను కాదు, సమాజంలో ఇంకా మిగిలి ఉన్న వివక్షాపూరిత మనస్తత్వాన్ని శుద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.



# తెలంగాణలో వర్షాల లోటు

- మూడు నెలల్లో 20 శాతం తక్కువ వర్షపాతం
- ఆగస్టులో ఏకంగా 42 శాతం లోటు
- 19 జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు
- సెప్టెంబర్‌పైనే రైతుల ఆశలు
- ఉష్ణోగ్రతలు 4 డిగ్రీల వరకు పెరిగే అవకాశం



**హైదరాబాద్, సెప్టెంబర్ 1:**

తెలంగాణలో ఈ ఏడాది వర్షాకాలం ఆశించిన స్థాయిలో సాగడం లేదు. జూన్ నుంచి ఆగస్టు వరకు మూడు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా సాధారణంగా 581 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా.. ఇప్పటివరకు 462 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. దీంతో సుమారు 20 శాతం వర్షపాతం లోటు ఉన్నట్లు వాతావరణ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వర్షాల కొరతతో సాగు, తాగునీరు, భూగర్భ జలాలపై ప్రభావం పడే అవకాశం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**ఆగస్టులో భారీ లోటు**

నెలల వారీగా చూస్తే జూన్‌లో సాధారణం కంటే 8 శాతం, జూలైలో 10 శాతం వర్షపాతం లోటు నమోదైంది. ఆగస్టులో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. ఆ నెలలో ఏకంగా 42 శాతం వర్షపాతం లోటు నమోదైనట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.

**19 జిల్లాల్లో లోటు**

రాష్ట్రంలోని జిల్లాల వారీ పరిస్థితిని పరిశీలిస్తే 13 జిల్లాల్లో మాత్రమే సాధారణ స్థాయి వర్షపాతం నమోదైంది. మరో 19 జిల్లాల్లో తీవ్ర వర్షపాతం లోటు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. కామారెడ్డి జిల్లాలో మాత్రం సాధారణం కంటే 25 శాతం అధిక వర్షపాతం నమోదైంది. మిగిలిన ప్రాంతాల్లో వర్షాల పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది.

**సెప్టెంబర్‌పైనే ఆశలు**

వర్షాకాలంలో చివరి నెల అయిన సెప్టెంబర్‌పైనే రైతులు, ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. అయితే ఈ నెలలోనూ వర్షాలు ఆశించిన స్థాయిలో కురిసే అవకాశం లేదని వాతావరణ అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 30 నుంచి 40 శాతం వరకు వర్షపాతం లోటు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

**ఎండల ప్రభావం కూడా**

మరోవైపు వాతావరణ పరిస్థితుల్లో మార్పుల కారణంగా సెప్టెంబర్‌లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా. దీంతో సెప్టెంబర్‌లోనూ ఎండ తీవ్రత కొనసాగే పరిస్థితులు కనిపించవచ్చని పేర్కొంటున్నారు.

**వాతావరణ వ్యవస్థలపైనే ఆధారం**

సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు 1.5 డిగ్రీలు దాటడం, ఎల్‌నినో ప్రభావం తీవ్రతరం కావడం వంటి పరిణామాలు వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశాలు తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. అయితే బంగాళాఖాతంలో అల్పపీడనం లేదా ఇతర వాతావరణ వ్యవస్థలు ఏర్పడితే తెలంగాణలో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. సెప్టెంబర్‌లో వర్షాల పరిస్థితి రానున్న రోజుల్లో ఏర్పడే వాతావరణ వ్యవస్థలపైనే ఆధారపడి ఉంటుందని పేర్కొంటున్నారు.

# క్రిటికల్ మినరల్స్‌పై తెలంగాణ ఫోకస్

**హైదరాబాద్, సెప్టెంబర్ 1 :**

క్రిటికల్ మినరల్స్, ఖనిజ అన్వేషణ, అధునాతన ఖనిజ సాంకేతికతల రంగాల్లో దీర్ఘకాలిక పరిశోధన, సంస్థాగత భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మోనాష్ యూనివర్సిటీ డీన్, ఇతర ఉన్నతాధికారులతో మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో సమావేశమయ్యారు. మోనాష్ యూనివర్సిటీ, ఐఐటీ హైదరాబాద్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంయుక్తంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో పరిశోధనను వేగవంతం చేయడంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ భారత్ పునరుత్పాదక ఇంధన రంగాన్ని విస్తరిస్తున్న తరుణంలో క్రిటికల్ మినరల్స్ ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. తెలంగాణ వీటికి వినియోగదారుగా మాత్రమే ఉండకూడదని, మొత్తం విలువ శృంఖలిలో కీలక భాగస్వామిగా ఎదగాలని ఆకాంక్షించారు. అకడమిక్ భాగస్వామ్యాన్ని కేవలం పరిశోధనకే పరిమితం చేయకుండా వాణిజ్య స్థాయిలో విస్తరించగల సాంకేతికతల అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ భాగస్వామ్యానికి సంబంధించిన కార్యాచరణను త్వరగా రూపొందించాలని అధికారులను కోరారు. తెలంగాణను క్రిటికల్ మినరల్స్ పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పూర్తి సహాయసహకారాలు అందిస్తుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఐఐటీ హైదరాబాద్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను బలోపేతం చేసి అధునాతన పరిశోధన, సాంకేతిక అభివృద్ధికి వేదికగా మలచాలని చెప్పారు. మోనాష్ యూనివర్సిటీ, ఐఐటీ హైదరాబాద్, సింగరేణి సంస్థలను సమన్వయం చేయడం ద్వారా ఖనిజాల అన్వేషణ, మినరల్స్ వెలికితీత, శుద్ధి సాంకేతికతలు, వ్యర్థాల నుంచి క్రిటికల్ మినరల్స్‌ను తిరిగి పొందే విధానాలపై దృష్టిపెట్టాలని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ వాహనాలు, బ్యాటరీ నిల్వ వ్యవస్థలు, ఎలక్ట్రానిక్స్ రంగాలకు అవసరమైన ముడి పదార్థాల కొరతను అధిగమించడానికి ఈ భాగస్వామ్యం దోహదపడుతుందని చెప్పారు. సమావేశంలో డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణభాస్కర్, మోనాష్ యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్ యాయిన్నిస్ వెంటికోస్, ఆస్ట్రేలియా ఇండియా క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ హబ్ వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ మోహన్ ఎల్లిషెట్టి, ప్రొఫెసర్ రామన్ సింగ్, సింగరేణి సీనియర్ అధికారులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ దాడి సంస్కృతిపై 'సడక్ సే సదన్ తక్' పోరు

**హైదరాబాద్, సెప్టెంబర్ 1 :**

తెలంగాణలో బీజేపీ నేతలు, కార్యాలయాలపై జరుగుతున్న దాడుల ఘటనలపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై ఆయన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుకు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల వైఫల్యాలను ఎండగడుతున్నందుకే ఓర్వలేక పార్టీపై దాడులకు తెగబడుతున్నారని రామచందర్ రావు వివరించారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంతోపాటు నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ శ్రేణులు చేసిన దాడుల వివరాలను నబీన్‌కు తెలియజేశారు. బాధితుడు వర్షిత్ రెడ్డిని పరామర్శించేందుకు వెళ్తుంటే తనను హౌజ్ అరెస్ట్ చేసి అనంతరం గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించిన తీరును వివరించారు. ఘటనల వివరాలు తెలుసుకున్న నితిన్ నబీన్రాష్ట్రంలో బీజేపీ శ్రేణుల ధైర్యాన్ని ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్న రాష్ట్ర నాయకత్వానికి, కార్యకర్తలకు పార్టీ పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ దాడులకు భయపడేది లేదని, 'సడక్ సే సదన్ తక్' (రోడ్డు నుండి అసెంబ్లీ వరకు) పోరాటాలను మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కాగా, దాడికి గురైన నాగం వర్షిత్ రెడ్డితో కూడా నబీన్ త్వరలోనే ఫోన్ ద్వారా మాట్లాడి పరామర్శించనున్నారు.

# నర్సు శిరీష కుటుంబానికి ప్రభుత్వం అండ

**మొదటిపేజీ తరువాయి**

(సీతక్క) హామీ ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటిగూడెంలోని శిరీష స్వగ్రామానికి వెళ్లిన మంత్రి స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మహిళా కమిషన్ సభ్యురాలు నునావత్ రాధాబాయితో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

**ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష**

ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు స్వయంగా వచ్చినట్లు మంత్రి సీతక్క తెలిపారు. నిందితుడిని పోలీసులు వేగంగా అరెస్టు చేశారని, ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పేద ఆదివాసీ కుటుంబానికి చెందిన శిరీష నర్సుగా పనిచేస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్న సమయంలో ఇలాంటి దారుణం జరగడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఆర్థిక సాయం, పునరావాస హామీలు**

బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున తక్షణ సహాయంగా రూ.5 లక్షల చెక్కుతోపాటు మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి రూ.లక్ష, ఐటీడీఏ నుంచి రూ.30 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక తాను, ఎమ్మెల్యే ఆదినారాయణ కలిసి వ్యక్తిగతంగా రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశామన్నారు. బాధితులకు ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద పరిహారంతోపాటు ఇందిరమ్మ ఇల్లు, సాగుభూమి, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. నగరాలకు వచ్చే గ్రామీణ, ఆదివాసీ యువతుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపడతామని, అత్యవసర సాయం కోసం ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటునూ పరిశీలిస్తామని వెల్లడించారు.



# మైనారిటీ మహిళల ఆర్థిక బలోపేతానికి కృషి

- మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల
- లబ్ధిదారులకు మహిళా యోజన చెక్కుల పంపిణీ

**మేడ్చల్, సెప్టెంబర్ 1 :**

మైనారిటీ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడేందుకు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన ద్వారా పొందే ఆర్థిక సహాయం ఎంతగానో దోహదపడుతుందని ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. మేడ్చల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, హజ్ కమిటీ సభ్యుడు మహమ్మద్ ముజుబుద్దీన్, మైనారిటీ ఫైనాన్స్ చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయాలనే ముఖ్యమంత్రి ఆలోచనే ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన అని తెలిపారు. స్వయం ఉపాధి, చిన్న వ్యాపార కార్యకలాపాలను ప్రోత్సహించడం ద్వారా మైనారిటీ మహిళలు ఆర్థికంగా స్వతంత్రులుగా ఎదగగలరన్నారు. ఈ పథకం కింద మేడ్చల్ జిల్లాలో 225 మంది మైనారిటీ మహిళా లబ్దిదారులు ఒక్కొక్కరికి రూ.50వేల చెక్కును అందించారు. తుర్క కాశి ముస్లిం వర్గానికి కుల వృత్తికి ఉపయోగపడే రూ.60 వేల విలువ చేసే జనరేటర్ టూల్ కిట్‌లను 57మంది లబ్దిదారులకు పంపిణీ చేశారు. రేవంత్ అన్నాకా సహారామిస్కినో కేలియే పథకం కింద మైనారిటీల జీవనోపాధికి అవసరమైన రూ.లక్ష విలువైన మోపెడ్‌లను, స్వయం ఉపాది కింద మహిళలకు కుట్టు మిషన్ లు అందజేశారు. మత, సామాజిక, మౌలిక సదుపాయాల కోసం ఆర్థిక సహాయం, విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించడానికి ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ద్వారా మైనారిటీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. ఈ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళలకు ఆర్థిక చేయూత అందించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నదని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయస్థాయి వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతిష్ఠాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేసి అందరికీ సన్న బియ్యం అందచేస్తున్నదన్నారు. యువతకు ఉపాధి కల్పనలో భాగంగా నైపుణ్యం అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. అనంతరం లబ్దిదారులకు చెక్కుల పంపిణీ, జనరేటర్ అండ్ టూల్ కిట్ అందచేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, ఆర్టియే సభ్యుడు, మున్సిపల్ చైర్‌పర్సన్స్, టీజీఎల్‌డీఏ ఛైర్మన్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కాంతమ్మ, ప్రజాప్రతినిలు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ పునరుద్ధరించాలి

### పీఆర్సీ, డీఏలను వెంటనే ప్రకటించాలి



**వాజేడు, సెప్టెంబర్ 1 (డీడీ9 వార్త):**

పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వాజేడు మండల కేంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా భోజన విరామ సమయంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగులకు సంబంధించిన పీఆర్సీ, డీఏలను వెంటనే ప్రకటించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలపై సానుకూలంగా స్పందించాలని ఉద్యోగ సంఘాల నాయకులు కోరారు.

## ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై నమోదు చేసిన అక్రమ FIR ను రద్దు చేయాలి..

### ఉప సర్పంచ్ గాండ్ల సురేష్.

**మణుగూరు. సెప్టెంబర్ 1 (డి డి 9వార్త)**



ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే ను కులం పేరుతో దూషించి,శుద్ధీకరణ పనులను నిర్వహించిన బీజేపీ నాయకులను, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని సమితి సింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం & ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీ పై బీజేపీ ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. ప్రజా సమస్యలను ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల గొంతును అణిచి వేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను,చట్టాలను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే ప్రజల తరఫున మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## కాంగ్రెస్ వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరభేరి




**జనగామ సెప్టెంబర్1(డిడి 9 వార్త)బ్యూరో**

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్య పాలనపై బీఆర్ఎస్ సమరభేరి మోగించనుంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు వారం రోజుల పాటు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేర్చని హామీలపై ప్రజాక్షేత్రంలో పోరాట కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఈ నెల 5న నిర్వహించనున్న మహిళా, రైతుల ధర్నా కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో మహిళలు, రైతులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు గాడిపెల్లి ప్రేమలత రెడ్డి, పోకల జమున, పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్ రెడ్డి, కౌన్సిలర్లు సువార్త, మంజుల, అనూష, వెన్నెల, హాఫీజ్ ఫాతిమాతో పాటు మాజీ కౌన్సిలర్ అనిత, బీఆర్ఎస్ నాయకులు స్వప్న, మరియా తదితరులు పాల్గొన్నారు.

## కొంగల దుర్వాసనతో కంచనపల్లి గ్రామస్తులకు అవస్థలు

**జనగామ సెప్టెంబర్ 1(డిడి9వార్త)బ్యూరో**

కంచనపల్లిలో దుర్వాసన సమస్య.. పట్టించుకోని పాలకవర్గం రఘునాథపల్లి మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో కొంగలు అధికంగా చేరడంతో వాటి వల్ల వెలువడుతున్న దుర్వాసనతో పరిసర ప్రాంతాల్లోని గృహవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుర్వాసన కారణంగా ఇళ్లలో ఉండలేని పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను సుమారు 20 రోజుల క్రితమే గ్రామ కార్యదర్శి సంపత్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరినట్లు గ్రామస్తులు తెలిపారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. సమస్యపై గ్రామ పాలకవర్గం కూడా స్పందించడం లేదని పేర్కొన్నారు. పరిసర గృహాల ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కొంగల వల్ల ఏర్పడుతున్న దుర్వాసన సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా మైలరపు శంభులింగం, వార్డు సభ్యుడు ఓరుగంటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనానికి లెక్క చెప్పాలి..

### పదవికి రాజీనామా చేయాలి: కాంగ్రెస్

**వాజేడు, సెప్టెంబర్ 1 (డీడీ9 వార్త):**



ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ప్రజాధనానికి లెక్క చెప్పాలని, ప్రజలకు దూరంగా ఉంటున్న ప్రధాన ప్రతిపక్ష నాయకుడు వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ర్యాలీ చేపట్టారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పిలుపు మేరకు వాజేడు ఊరి చివరనున్న వంతెన నుంచి మండల కేంద్రంలోని ప్రధాన వీధుల మీదుగా కాంగ్రెస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ.. దేశంలో ఏ ప్రతిపక్ష నాయకుడైనా ప్రజలకు దూరంగా ఉంటూ సుమారు 1,000 రోజులుగా ఫామ్‌హౌస్‌కే పరిమితమైన పరిస్థితి ఉందా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం విఫలమైతే ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించాల్సిన ప్రధాన ప్రతిపక్ష నాయకుడే ప్రజలకు దూరంగా ఉంటే ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర ఏమిటని ప్రశ్నించారు. గత మూడు సంవత్సరాలుగా ప్రజల సొమ్ము రూ.22 కోట్ల 24 లక్షల 40 వేల మొత్తాన్ని తీసుకుంటూ ప్రజలకు ముఖం చూపించని వ్యక్తి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారని తెలిపారు. ఈ డిమాండ్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు మండల కేంద్రాల్లో మోటార్‌సైకిల్ ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించాలని ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు చెన్నం ఎల్లయ్య, పూసూరు సర్పంచ్ దబ్బగట్ల సుమన్, మునుమూరు సర్పంచ్ మడకం సుభద్ర, యువ నాయకుడు కళ్యాణ్, కాంగ్రెస్ నాయకులు ఎస్కే కాజావాలి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గౌరారం సర్వేశ్వరరావు, నల్లగాసి రమేష్, నాగారం మాజీ సర్పంచ్ ఆదినారాయణ, అయ్యావారిపేట ఉపసర్పంచ్ కాలేశ్వరంపు సర్వేశ్వరరావు, అల్లి నరేష్, నాగారం ఉపసర్పంచ్ మందపాటి సుబ్బరాజు, చిన్న రామ్మూర్తి, చిక్కుడు వెంకటేశ్వర్లు, పశువుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కావలి

- దేశంలో బీజేపీ రాష్టంలో కాంగ్రెస్ పాలనలలో పూర్తిగా విఫలం అయినాయి
- రేపులు అత్యాచారాలు హత్యలు కుల వివక్షకు కేరాఫ్ గా బీజేపీ పాలిత ప్రాంతాలు
- మహిళలకు పూర్తి రక్షణ అభివృద్ధి కావాలంటే మహిళా ముఖ్యమంత్రి ఏకైక మార్గం
- ఊకే శిరీషకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.
- సి పి యు ఎస్ ఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ద్గైద వెంకన్న

**ములుగు, సెప్టెంబర్ 1, ఆదాబ్ హైదరాబాద్ :**




ఊకే శిరీష హత్య కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి వాళ్ళ ఆ హాస్పటల్ సీజ్ చేయాలనీ సి పి యు ఎస్ ఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ బైద వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందులో ఎటువంటి రాజకీయ నాయకులు తలదూచిన జరగబోయే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. గతంలో లంబాడి కులానికి సంబంధించిన ఎంబీబీఎస్ డాక్టరుకు ర్యాగింగ్ చేసి మానసికంగా ఒత్తిడి గురిచేసి హత్య చేశారనీ ఆయన తెలిపారు. ఈ రాష్ట్రంలో ఈ దేశంలో ఎస్సి,ఎస్టీ, బీసీల పిల్లలు ఒక ఉన్నంత స్థాయికి ఎదగటం కూడా అగ్రకుల మనువాదుల పిల్లలు కూడా జీవించుకోలేకపోతున్నారు. ఎవరైతే హత్య చేశారో హత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి. ఊకే శిరీషకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి. సతీష్ మహారాష్ట్ర ఒరిస్సా ప్రాంతంలో ఆదివాసీలను ఎల్లగొట్టి ఆడ ఉన్నటువంటి కనీసం సంపదను బహుళ జాతి జవాస్తులకు అప్పజెప్పడం కోసం కుట్రలు చేస్తున్నారు అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారంగా ఎంతోకొంత చదువుకొని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దుతున్న క్రమంలో ఒక ఆదివాసి బిడ్డను అతి కిరాతకంగా హత్య చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇన్ని చట్టాలు వచ్చినా కేవలం పాలకులకు అగ్రకుల మనువాదులకు చుట్టాలుగా మారుతున్నాయి అందుకని ఆడవాళ్లకు రక్షణ కలిగించాలంటే ఈ రాష్ట్రంలో మూడో ముఖ్యమంత్రి ఆడవాళ్లే కావాలి ఇప్పటికైనా ఆడవాలంతా ఒకటై మరో ఊకే స్వరూపా లాంటి మహిళలు హత్యలకు గురి కాకుండా చూడాలంటే పోరాటనికి సిద్ధం కావాలని సిపియుఎస్ఐ పార్టీగా పిలుపు నిస్తున్నామనీ ఆయన పిలుపునిచ్చారు. దేశంలో మోడీ అమిత్ షా లు ఓట్టేద్దూ పోకడలతో పాలన చేస్తూ ప్రశ్నించే హక్కును కాలరస్తూ విప్లవ కారులను నక్సలిజాన్ని అంతం చేయడం ఒకటే ద్వేయంగా పెట్టుకొని కార్పోరేట్ సంస్థలకు బహుళ జాతి సంస్థలకు కొమ్ము కాస్తూ సహజ సంపదలను కొల్లగొట్టడమే లక్ష్యంగా పనిచేస్తూ బీజేపీ ముందుకు సాగుతుంది. బీజేపీ అధికారంలో ఉన్నంతకాలం నేరాలు ఘోరాలు హత్యలు,అత్యాచారాలు కొనసాగుతూనే ఉంటాయి ప్రజలు ప్రజా స్వామిక వాదులు విద్యార్థులు యువకులు మేధావులు కార్మిక కర్షకులు ప్రతి రంగంలో ఉన్న ప్రజలు రాబోయే రోజుల్లో మోడీ సర్కారు ను గద్దెదింపాలి. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా బి ఆర్ అంబేత్కర్ ను కించపరుస్తూ కొంత మంది వ్యక్తులను ఉసిగొల్పుతూ సోషల్ మీడియా వేదికగా రాజ్యాంగానికి తూట్లు పొడిచే కుట్ర కోణం జరుగుతుంది ఇవ్వన్ని ప్రజలు గ్రహించి మా వాడల్లో మా రాజ్యం కోసం దళిత బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా రాబోయే రోజుల్లో తమ ఓటు ద్వారా కామ్రేడ్ మారోజు వీరన్న కలలు కన్న బహుజన రాజ్యాధికారం సాధించాలనీ ఆయన అన్నారు.

## సమాచార, పౌర సంబదాల శాఖ అదనపు సంచాలకులుగా డి.ఎస్. జగన్.

**హైదరాబాద్, సెప్టెంబర్ 1:** సమాచార, పౌర సంబంధాల శాఖలో డి.ఎస్. జగన్ అదనపు సంచాలకుడిగా (Additional Director) పదోన్నతి పొందారు. పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం డి.ఎస్. జగన్ డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గౌరవరాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డి.ఎస్. జగన్‌కు పదోన్నతి సందర్భంగా అభినందనలు తెలియజేశారు. సమాచార, పౌర సంబంధాల శాఖ ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడంతో పాటు ప్రభుత్వం, ప్రజలు, మీడియా మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని మంత్రి ఆకాంక్షించారు. అనంతరం డి.ఎస్. జగన్ సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ డా. జి. ముకుంద రెడ్డి గారిని కూడా మర్యాదపూర్వకంగా కలిశారు.

# గిరిజన ఆదివాసి గ్రామాలకు మౌలిక సదుపాయాల కల్పనకు ఐటీడీఏ చర్యలు చేపట్టాలి..

- భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ కు వినతిపత్రం అందజేసిన మణుగూరు అఖిలపక్ష నేతలు..
- మణుగూరు పర్యటన సందర్భంగా ఐటిడిఎ పిఓ కు ఆత్మీయ సత్కారం.

**మణుగూరు.సెప్టెంబర్ 1 (డి డి 9వార్త)**




భద్రాద్రి జిల్లా, పినపాక నియోజకవర్గంలోని గిరిజన ఆదివాసి గ్రామాల మౌలిక సదుపాయాల కల్పనకు ఐటీడీఏ చర్యలు చేపట్టాలని కోరుతూ మంగళవారం నాడు మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అద్దంకి నరేష్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష రాజకీయ పార్టీల ఎస్.ఐ.ఆర్ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ గారికి అఖిలపక్ష నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో భాగంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా ఆయన చేపడుతున్న అభివృద్ధి పనులను, ప్రజలతో మమేకమై పనిచేస్తున్న తీరును, గిరిజన ఎగ్జిబిషన్ ఏర్పాటు, కోయ భాషకు లిపి కోసం ఆయన చేసిన కృషి తదితర అంశాలను ఈ సందర్భంగా ప్రశంసించారు. మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పినపాక నియోజకవర్గం పరిధిలోని మణుగూరు, అశ్వాపురం, పినపాక మండలాలలో గల గిరిజన ఆదివాసి గ్రామాలైన బుగ్గ, ఖమ్మం తోగు, బుడుగుల, పెద్దిపల్లి, రేగులగండి, రాయన్నపేట, కుమ్మరిగుంపు, ఇప్పలగుంపు, మనుబోతులగూడెం, వేములూరు, అశ్వాపురం గుంపు తదితర ఆదివాసి గిరిజన గ్రామాలకు రహదారి, విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలు లేక గిరిజనులు, ఆదివాసీలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, రాహుల్ గారు ప్రత్యేక చొరవ తీసుకుని మౌలిక సదుపాయాల కల్పనకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఐ ఎఫ్ టి యు నాయకులు ఎస్.డి నాసర్ పాషా కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలపక్ష పార్టీల నాయకులు, కూచిపూడి బాబు, గాండ్ల సురేష్, కురం రవి, బి. వరలక్ష్మి (కాంగ్రెస్), షేక్ సర్వర్, జి. వెంకటేశ్వర్లు (సీపీఐ), సాంబశివరావు, బొల్లం రాజు (సీపీఎం), లింగంపల్లి రమేష్ (బీజేపీ), పాక వెంకటేశ్వర్లు (బీఎస్పి), కే. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెల మూడు మెడికల్ బోర్డ్ లు నిర్వహించాలి..

- టిబిజికెయస్ ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు..
- గని మేనేజర్లు కు మెమొరాండాలు అందచేత..
- ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి.

**మణుగూరు. సెప్టెంబర్ 1(డి డి 9వార్త )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు సింగరేణిలో అనారోగ్యంతో బాధపడుతూ మెడికల్ బోర్డు కోసం దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ప్రతి నెల క్రమం తప్పకుండా కనీసం మూడు మెడికల్ బోర్డులను నిర్వహించి, మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన కార్మికులందరికీ న్యాయం చేయాలని కోరుతూ మణుగూరు సింగరేణి ఏరియా అన్ని గనులు, డిపార్ట్ మెంట్ లలో మంగళవారం ఉదయం కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించి విజయవంతం చేసినట్టు ఆయన తెలిపారు. టి బి జి కె యస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ దిశానిర్దేశం, రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ పిలుపును స్వాగతిస్తూ.. కార్యక్రమం నిర్వహించినట్టు ఆయన తెలిపారు. సుదీర్ఘ కాలంగా మెడికల్ బోర్డు కోసం ఎదురు చూస్తున్న కార్మికుల ఆవేదనను యాజమాన్యం, ప్రభుత్వం గుర్తించాలని, వారి ఆరోగ్య పరిస్థితి, కుటుంబాల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని తక్షణమే మెడికల్ బోర్డుల నిర్వహణను క్రమబద్ధీకరించాలని నాయకులు డిమాండ్ చేశారు. సింగరేణిలో 1998లో రద్దు చేసిన డిపెండెంట్ ఉద్యోగాల స్థానంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో కారుణ్య నియామకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ విధానం ద్వారా వేలాది కార్మిక కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభించాయని పేర్కొన్నారు. కారుణ్య నియామకాల అమలులో భాగంగా 14 వేల మందికి పైగా కార్మికులు మెడికల్ ఇన్వ్యాలిడేట్ కావడం ద్వారా వారి కుటుంబాల్లోని అర్హులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి న్యాయం జరిగిందని వివరించారు. ఈ విధానం ద్వారా వేలాది కార్మిక కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు లభించాయని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికుల్లో 80 శాతానికి పైగా అన్‌ఫిట్ అవుతున్నారని, నెలకు రెండు మెడికల్ బోర్డులు మాత్రమే నిర్వహిస్తున్నారని అప్పట్లో కాంగ్రెస్ పార్టీతో పాటు ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘాలు తీవ్ర విమర్శలు చేశాయని పేర్కొన్నారు. ఏ ఐ టి యు సి, ఐ ఎన్ టి యు సి సంఘాలు, తాము అధికారంలోకి వస్తే మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికులందరికీ నూటికి నూరు శాతం న్యాయం చేస్తామని ప్రతి నెల కనీసం మూడు మెడికల్ బోర్డులు నిర్వహిస్తామని ఏ ఐ టి యు సి, ఐ ఎన్ టి యు సి సంఘాలు హామీలు ఇచ్చాయని ఆయన గుర్తు చేశారు. అయితే ఎన్నికల హామీలు అమలులో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మెడికల్ బోర్డు నిర్వహణలో జాప్యం కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం మెడికల్ బోర్డుకు హాజరయ్యే కార్మికుల్లో అన్‌ఫిట్ అవుతున్న వారి శాతం కూడా గతంతో పోలిస్తే గణనీయంగా తగ్గిపోయిందని ఆరోపించారు.మెడికల్ బోర్డు ఎప్పుడు నిర్వహిస్తారో తెలియక నెలల తరబడి ఎదురు చూస్తున్న కార్మికుల సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులు ఒకవైపు ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతుంటే, మరోవైపు మెడికల్ బోర్డు కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి అత్యంత బాధాకరమని అన్నారు. కార్మికుడు సేవలో ఉండి అనారోగ్యంతో పనిచేయలేని పరిస్థితికి చేరుకున్నప్పుడు, బోర్డు నిర్ణయం జాప్యం కారణంగా కుటుంబం భవిష్యత్తు అనిశ్చితిలో పడుతోందని పేర్కొన్నారు.



మెడికల్ బోర్డు నిర్వహించే కార్మికులందరి పరిస్థితులను సత్వరమే పరిశీలించి, అర్హులైన వారికి న్యాయం చేయాలని తెలిపారు ప్రతి నెల క్రమం తప్పకుండా కనీసం మూడు మెడికల్ బోర్డులను నిర్వహించడం ద్వారా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను అత్యంత వేగంగా పరిష్కారం దొరుకుతుందని ఆయన తెలిపారు. మెడికల్ బోర్డు కోసం ఎదురు చూస్తున్న కార్మికుల కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ ప్రక్రియలో ఎటువంటి జాప్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం ఏరియాలోని అన్ని గనులు డిపార్ట్ మెంట్ లలో యూనియన్ ఫిట్ సెక్రటరీ ల అధ్యక్షత న మేనేజర్, ఇతర విభాగాల హెడ్‌లకు తమ డిమాండ్‌తో కూడిన వినతి పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, జంగం రాజ్ కుమార్,చిరుత వెంకటేశ్వర్లు, మొగిలి రాజన్న, మస్తాన్ మురళి కృష్ణ, దిశెట్టి రమేష్ బాబు గుగులోత్ రమేష్ నాయక్, పద్దం శ్రీనివాస్, నవీన్ తన్నీరు లింగయ్య, పీక శంకర్, కళ్యాణ్, సర్వే నరేష్, జగదీష్, వినయ్ కుమార్, జ్యోతి మరియు టి బి జి కె యస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిఎన్నిక

**తాడ్వాయిడిడి9 వార్త**

కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత ప్రాధాన్యం తాడ్వాయి మండలం , ఊరట్టం గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్యక్షుడిగా చర్ప అఖిల్ నీ , ఉపాధ్యక్షులుగా గజ్జల సందీప్నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ అధ్యక్షులు చర్ప అఖిల్ ఉపాధ్యక్షులు గజ్జల సందీప్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్రామంలో బలోపేతం కోసం కృషి చేస్తామని , కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు కాంగ్రెస్ పార్టీ కోసం మేము చేస్తున్న సేవలను గుర్తించి మాకు ఈఅవకాశం ఇచ్చిన రాష్ట్ర మంత్రి వర్యులు



సీతక్కకి , జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నకీ , మండల అధ్యక్షులు మంకిడి నరసింహ స్వామికీ మరియు ఊరట్టం గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దలకు , సీనియర్ నాయకులకు ప్రతీ ఒక్కరికీ పేరు పేరు నా ధన్యవాదములు తెలుపుతున్నాం అని తెలిపారు ఈకార్యక్రమంలో తాడ్వాయి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గొంది సరిత , జిల్లా నాయకులు కడారి లక్ష్మయ్య , కాక కిరణ్ , బోధబోయిన సమ్మయ్య , పోలేబోయిన రాంబాబు , కాక శ్రీరామ్ మూర్తీ , ఉపసర్పంచ్ కాక రంజిత్ , యూత్ కాంగ్రెస్ ములుగు నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జాలిగపు జంపన్న , మండల నాయకులు కడారి శేఖర్ , యూత్ కాంగ్రెస్ నాయకులు గజ్జల సంపత్ , గజ్జల స్వామి , వార్డ్ మెంబర్ సభ్యులు పాయం సుజాత , మండల సోషల్ మీడియా కో -ఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్ , యూత్ నాయకులు గజ్జల పవన్ , గజ్జెల ప్రశాంత్ , తదితర నాయకులు పాల్గొన్నారు

**గ్రామ కమిటీ సభ్యుల వివరాలు**

**ప్రధాన కార్యదర్శి జాలిగపు జంపన్న , గజ్జల రాజశేఖర్ , కార్యదర్శి దేవులపల్లి రాజయ్య.**

**సహాయ కార్యదర్శి:- జాలిగపు కుమారస్వామి.**

**కోశాధికారి కాక రంజిత్.**

**అధికార ప్రతినిధి గజ్జల ప్రశాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది**

# ప్రజాధనానికి లెక్క చెప్పాలి.. పదవికి రాజీనామా చేయాలి

**భద్రాచలం, సెప్టెంబర్ 1 డిడి9 వార్త**

ప్రజాధనానికి లెక్క చెప్పాలని, ప్రజలకు దూరంగా ఉంటున్న ప్రధాన ప్రతిపక్ష నాయకుడు తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భద్రాచలంలో మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభమైంది. అంబేద్కర్ సెంటర్, యూబీ రోడ్డు, నెహ్రూ మార్కెట్, జీసీసీ రోడ్డు మీదుగా ర్యాలీ సాగి తిరిగి



అంబేద్కర్ సెంటర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. సుమారు 1,000 రోజులుగా ఫామ్‌హౌస్‌కే పరిమితమై ప్రజలకు దూరంగా ఉన్న ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ప్రజాధనంగా తీసుకున్నట్లు పేర్కొంటున్న రూ.22.24 కోట్లకు లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ప్రధాన ప్రతిపక్ష నాయకుడే ప్రజలకు దూరంగా ఉండటం ఏమిటని వారు ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై స్పందించి ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన బాధ్యత ప్రతిపక్షంపై ఉందన్నారు. ప్రజాధనం విషయంలో పారదర్శకత పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం కృష్ణతో పాటు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనుల నిర్మాణానికి శంకుస్థాపన

**మణుగూరు. సెప్టెంబర్ 1 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్, వినాయక నగర్ ప్రాంతాల్లో రూ.75 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మంగళవారం శంకుస్థాపన చేశారు. సుందరయ్య నగర్‌లో రూ.44 లక్షల వ్యయంతో, వినాయక నగర్‌లో రూ.31 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. మొత్తం రూ.75 లక్షల నిధులతో చేపట్టనున్న ఈ రోడ్ల నిర్మాణంతో



ఆయా ప్రాంతాల ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి రానుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఏఈ, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, స్థానిక సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆర్అండ్‌బీ శాఖకు చెందిన అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ మా హక్కు... బిక్ష కాదు..!




**సెప్టెంబర్01 డిడి9 వార్త వెంకటాపురం.**

సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ వెంకటాపురం జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1ను పెన్షన్ విద్రోహ దినంగా పాటించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి పాఠశాల ఆవరణలో నిరసన చేపట్టి ప్రభుత్వానికి తమ డిమాండ్లను తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. "పెన్షన్ మా హక్కు.. భిక్ష కాదు" అని స్పష్టం చేశారు. ఉద్యోగుల పదవీ విరమణ అనంతరం సామాజిక భద్రత, గౌరవప్రదమైన జీవితం కల్పించే ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు. దీర్ఘకాలం ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు భవిష్యత్తులో భరోసా కల్పించేలా పెన్షన్ విధానం ఉండాలని పేర్కొన్నారు. సీపీఎస్ రద్దు, ఓపీఎస్ పునరుద్ధరణ కోసం ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఐక్యంగా పోరాడతామని తెలిపారు. ఈ సందర్భంగా "పెన్షన్ మా హక్కు.. భిక్ష కాదు", "సీపీఎస్ రద్దు చేయాలి.. ఓపీఎస్ పునరుద్ధరించాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ నిరసనలో ఉపాధ్యాయులు బి.జయరాం, జె.సుజాత, సిహెచ్. నరసింహారావు, జి.వెంకటేశ్వర్లు, వంశీ, వెంకటేష్, నాగమణి, బిక్షమణి, జి.రాందేవ్, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల బుకింగ్ కు కొత్త యాప్

**సెప్టెంబరు 01,డిడి9 వార్త వెంకటాపురం.**



రైతులు ఎరువుల కొనుగోలుకు ఇకపై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ఎఫ్ఎస్ (ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్) యాప్‌ను వినియోగించాలని వెంకటాపురం మండల వ్యవసాయ అధికారి నవీన్ సూచించారు. ఈ నెల 2 నుంచి ఈ విధానం అమల్లోకి వస్తుందని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ అందుబాటులోకి తెచ్చిన యాప్ ద్వారా కేవలం యూరియాను మాత్రమే బుక్ చేసుకునే అవకాశం ఉండేదని పేర్కొన్నారు. అలాగే కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా యూరియాతో పాటు డీఏపీ, ఇతర కాంప్లెక్స్ ఎరువులను కూడా రైతులు ఇంటి నుంచే బుక్ చేసుకోవచ్చని తెలిపారు. కాగా యాప్‌లో ఎరువుల బుకింగ్‌పై రైతులకు ఏవైనా సందేహాలు ఉంటే సమీపంలోని ఎరువుల దుకాణాల్లో డీలర్లు, మండల వ్యవసాయ కార్యాలయంలో ఏఈవోలు అందుబాటులో ఉండి అవసరమైన సహాయం అందిస్తారని నవీన్ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఉయిక శిరీషకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి ..

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు ..

**సెప్టెంబర్01 డిడి9 వార్త వెంకటాపురం.**



ఉన్నత విద్యను అభ్యసించి తమ కుటుంబాన్ని ఆదుకుంటుందని కలలు కన్న కన్నవారి ఆశలను ఓ కామాంధుడి కారణంగా ఆవిరై పోయాయంటూ, ఉయిక శిరీష మరణానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఆ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని వెంకటాపురం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
మంగళవారం వెంకటాపురం వేదికగా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన ఈ విధంగా ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర రాజధానిలో మహిళలకు రక్షణ లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెద్దేవ చేశారు. కెచేతకాని కాంగ్రెస్ పాలన కారణంగానే ఆదివాసీ బిడ్డ ఉయిక శిరీష లోకాన్ని విడిచి వెళ్లిందని కన్నీటి పర్యాంతం అయ్యారు. ఇలాంటి దౌర్భాగ్య పాలనలో ప్రజలకు కష్టాలు తప్పడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ఆదివాసి ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ ఎమ్మెల్యేల రాజీనామానే ఉయిక శిరీషకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని అన్నారు. శిరీష కుటుంబానికి వెంకటాపురం బిఆర్ఎస్ పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# SIR ప్రక్రియ రెండో దశ కార్యక్రమం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమం..

## ఐటిడిఎ పిఓ రాహుల్ అధ్యక్షతన పాల్గొన్న అఖిలపక్ష నాయకులు.



**మణుగూరు. సెప్టెంబర్ 1 (డి డి 9వార్త)**

SIR ప్రక్రియ రెండోదశ కార్యక్రమంపై ఈరోజు మణుగూరు తహసీల్దార్ కార్యాలయం నందు భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ గారి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. అన్ని పార్టీల నాయకులకు SIR రెండో దశ పై అవగాహన కల్పిస్తూ ఓటర్ తుది జాబితాపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్, మణుగూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కురంరవి ముదిరాజ్, శివాలయంకమిటీ మాజీ చైర్మన్ కూచిపూడిబాబు, సమితిసింగారం ఉపసర్పంచి గాండ్ల సురేష్,మరియు అఖిలపక్ష నాయకులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మారెళ్లపాడు లిఫ్ట్ కెనాల్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



**మణుగూరు. సెప్టెంబర్ 1 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, అశ్వాపురం మండలం మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం లిఫ్ట్ కెనాల్ పనుల పురోగతిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న కెనాల్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా పనులను నాణ్యతతో చేపట్టాలని, పనుల్లో వేగం పెంచి నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రాజెక్టు పనులు పూర్తయితే రైతులకు సాగునీటి అందుబాటు మరింత మెరుగుపడి, వ్యవసాయ రంగానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు, మండల ముఖ్య నాయకులు జిల్లా ముఖ్య నాయకులు సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

### పేద, మధ్య తరగతి కుటుంబాల ఆశాజ్యోతి.. ముఖ్యమంత్రి సహాయనిధి.



**మణుగూరు. సెప్టెంబర్ 1 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం శేషగిరినగర్ గ్రామానికి చెందిన కేత రమణారావుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) ద్వారా మంజూరైన రూ.66 వేల విలువైన రెండు చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారునికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. వైద్య చికిత్సల కోసం ఆర్థిక సహాయం అవసరమైన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

CMRF చెక్కులు అందుకున్న కేత రమణారావు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## చదువుకు సైకిల్ .. దేహానికి యోగా!

### 71 మంది విద్యార్థులకు ఎన్ టీపీసీ సైకిళ్లు.. స్వీయరక్షణ శిక్షణకు శ్రీకారం



**పెద్దపల్లి బ్యూరో, సెప్టెంబరు 01 (డీడీ9 వార్త):**

సామాజిక బాధ్యతలో భాగంగా ఎన్టీపీసీ రామగుండం మరో ముందడుగు వేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాభ్యాసానికి తోడ్పాటునందించడంతో పాటు వారి శారీరక, మానసిక వికాసానికి దోహదపడే కార్యక్రమాలను చేపట్టింది. ఇందులో భాగంగా నాలుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 71 సైకిళ్లను పంపిణీ చేసింది. పాఠశాలకు రాకపోకలు సులభతరం చేయడం, విద్యార్థుల చదువుకు అవసరమైన సహకారం అందించడమే సైకిళ్ల పంపిణీ ఉద్దేశమని ఎన్టీపీసీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆయా పాఠశాలల్లో 8, 9వ తరగతి విద్యార్థులకు యోగా, స్వీయరక్షణ శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించారు. విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ఏకాగ్రత పెంపొందించడమే లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డీఎంఎస్‌కు చెందిన సీనియర్ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. విద్యతో పాటు పిల్లల సంపూర్ణ వికాసానికి ప్రాధాన్యం ఇస్తూ ఎన్టీపీసీ రామగుండం చేపడుతున్న సీఎస్ఆర్ కార్యక్రమాలు పరిసర ప్రాంతాల విద్యార్థులకు ఉపయోగకరంగా నిలుస్తున్నాయి. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఆరోగ్యం, క్రమశిక్షణ పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## భూగర్భ జలాల పెంపు సంరక్షణ అధికారుల బాధ్యత

**చర్ల, సెప్టెంబర్ 1 (డిడి 9 వార్త)**



చర్ల మండల కేంద్రంలో మంగళవారం రైతు వేదికలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి ఆధ్వర్యంలో వీబీ జీ రామ్ జీ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలైన జలసిరి, వీజీపీపీ ప్లానింగ్, సీప్ సర్వే, వీబీ జీ రామ్ జీ లేబర్ మొబిలైజేషన్ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, వ్యవసాయానికి అవసరమైన నీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని జడ్పీ సీఈఓ సూచించారు. జలసిరి, ఫామ్‌పాండ్లు, డ్రెయిన్ ఎండ్ సోక్‌పిట్ల వంటి నీటి సంరక్షణ పనులను గుర్తించి ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే వీజీపీపీ (విలేజ్ గ్రామ పంచాయతీ ప్లానింగ్) కింద గ్రామాల అవసరాలను గుర్తించి, ప్రజలకు ఉపయోగకరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో ప్రణాళికలో చేర్చాలని తెలిపారు. సీప్ సర్వేను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించి, అర్హులైన కుటుంబాలు మరియు అవసరమైన పనులను గుర్తించాలని సూచించారు. వీబీ జీ రామ్ జీ కింద చేపడుతున్న పనులకు అవసరమైన స్థాయిలో కూలీలను సమీకరించేందుకు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సీఈఓ ఆదేశించారు. గ్రామాల్లో కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు, అందుబాటులో ఉన్న పనులకు అనుగుణంగా లేబర్ మొబిలైజేషన్‌ను పెంచాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేందుకు అధికారులు, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని నాగలక్ష్మి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కనపర్తి ఈదయ్య, ఎంఈఓ పరిటాల వెంకట రమణ, ఎంపీఓ సూర్యనారాయణ మూర్తి, ఐకేపీ ఏపిఎం లక్ష్మీ దుర్గ, ఏపీఓ ఉర్సు సాంబశివరావు, ఎఫ్ఏ తిరుపతి, మద్దూరి నాగరాజు సీఓ, బాలరాజు టిఏ, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, వీబీ జీ రామ్ జీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూనెం సరోజకు జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ పదవి

- **టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు.**
- **హర్షం వ్యక్తం చేసిన రేణుక అక్షర మహిళా మండలి.**

**మణుగూరు. సెప్టెంబర్ 1 డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలిగా ఉంటూ,మహిళల సమస్యలను పరిష్కరించడంలో ముందు నిలుస్తూ, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పూనెం సరోజకు జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ పదవి లభించడం పట్ల రేణుక అక్షర మహిళా మండలి వ్యవస్థాపకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాల గోపి హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆగస్టు 26 తేదీన ఉత్తర్వులు జారీ చేశారని ఆయన పేర్కొన్నారు. మహిళా మండలి అధ్యక్షురాలిగా మహిళా సమస్యల పరిష్కారానికి, మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న సరోజకు జిల్లా కమిటీలో స్థానం లభించడం పట్ల రేణుక మహిళా మండలి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తనకు



అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు క్షేత్ర స్థాయిలో కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఆమెకు జిల్లా కమిటీలో అవకాశం కల్పించిన మహేశ్ కుమార్ గౌడ్ కు అక్షర మహిళా మండలి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. అలాగే ఆమెకు ఈ అవకాశం రావడానికి సహకరించిన డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవి ప్రసన్న కు, మాజీ కేంద్ర మంత్రి శ్రీమతి రేణుకా చౌదరి కి,మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ లకు రేణుక అక్షర మహిళా మండలి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## బొగ్గు ఉత్పత్తిలో రికార్డు జోరు!

- **ఆర్జీ-1లో 124 శాతం.. జీడీకే-1ఏలో ఏకంగా 298 శాతం**
- **2.45 లక్షల టన్నుల లక్ష్యానికి 3.04 లక్షల టన్నుల సాధన**
- **జీడీకే-1ఏ గనిలో ఏకంగా 298 శాతం.. కార్మికులు, అధికారుల సమష్టి కృషి**

**పెద్దపల్లి బ్యూరో, సెప్టెంబరు 01 (డీడీ9 వార్త):**




సింగరేణి రామగుండం ఏరియా-1 బొగ్గు ఉత్పత్తిలో రికార్డు స్థాయి పనితీరు నమోదు చేసింది. ఆర్జీ-1 పరిధిలోని భూగర్భ, ఉపరితల గనులు ఆగస్టు నెలలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించి 124 శాతం సాధించాయని ఏరియా జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్ తెలిపారు. మంగళవారం గోదావరిఖనిలోని సింగరేణి జీఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఆగస్టు నెల ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించారు. ఆగస్టులో 2,45,200 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం కాగా.. 3,04,086 టన్నులు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. లక్ష్యాన్ని 58,886 టన్నులతో అధిగమించామని, 124 శాతం సాధించడం కార్మికులు, అధికారుల సమష్టి కృషికి నిదర్శనమని పేర్కొన్నారు.

**రవాణాలోనూ మెరుగైన ఫలితాలు**

బొగ్గు ఉత్పత్తితో పాటు రవాణాలోనూ ఆర్జీ-1 మెరుగైన ఫలితాలు సాధించిందని జీఎం తెలిపారు. 2,45,200 టన్నుల రవాణా లక్ష్యానికి 2,50,739 టన్నులు రవాణా చేసి 102 శాతం సాధించినట్లు వెల్లడించారు. పరిశ్రమలకు అవసరమైన బొగ్గును సకాలంలో చేరవేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

**జీడీకే-1ఏలో 298 శాతం**

ఆర్జీ-1 పరిధిలోని పలు గనులు ఉత్పత్తిలో ప్రత్యేక ప్రతిభ కనబరిచాయని జీఎం తెలిపారు. జీడీకే-1, 3 గనులు 64 శాతం, జీడీకే-2, 2ఏ గనులు 71 శాతం ఉత్పత్తి సాధించగా.. జీడీకే-1ఏ గని ఏకంగా 298 శాతం ఉత్పత్తిని నమోదు చేసిందని వివరించారు.

**భద్రతకు అధిక ప్రాధాన్యం**

ఉత్పత్తి లక్ష్యాల సాధన ఎంత ముఖ్యమో కార్మికుల భద్రత కూడా అంతే ముఖ్యమని లలిత్‌కుమార్ స్పష్టం చేశారు. గనుల్లో అన్ని భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ ఉత్పత్తి కార్యకలాపాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. కార్మికుల రక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని పేర్కొన్నారు.

**యువతకు నైపుణ్య శిక్షణ**

స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను పెంచే లక్ష్యంతో నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జీఎం తెలిపారు. యువతకు అవసరమైన శిక్షణ అందించి ఉపాధి అవకాశాలను మెరుగు పరిచే చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. ఈ ఏడాది నిర్దేశించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు, కార్మికులు సమన్వయంతో పనిచేస్తున్నారని లలిత్‌కుమార్ తెలిపారు. విలేకరుల సమావేశంలో అధికారులు చంద్రశేఖర్, పర్సనల్‌ఆఫీసర్ రెడ్డి మల్ల తిరుపతి, ఆంజనేయులు, జితేందర్‌సింగ్, వేణు, హనుమంతరావు, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో కార్మిక మహాసభల సందడి

- **సెప్టెంబరు 6, 7, 8 తేదీల్లో ఏఐటీయూసీ రాష్ట్ర నాలుగో మహాసభలు**
- **భారీ కార్మిక ప్రదర్శన, బహిరంగ సభ.. తరలిరావాలని కడారి సునీల్ పిలుపు**

**పెద్దపల్లి బ్యూరో, సెప్టెంబరు 01 (డీడీ9 వార్త):**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో సెప్టెంబరు 6, 7, 8 తేదీల్లో నిర్వహించనున్న ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ పిలుపునిచ్చారు. మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను మంథనిలో ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పోరాటాలు, ఉద్యమాలకు కరీంనగర్ జిల్లా కేంద్రం చరిత్రాత్మకంగా వేదికగా నిలిచిందని, అలాంటి ప్రాంతంలో ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలు నిర్వహించడం సంతోషకరమన్నారు. పెద్దపల్లి జిల్లాలోని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. మహాసభల తొలిరోజు సెప్టెంబరు 6న మధ్యాహ్నం 12 గంటలకు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం నుంచి సర్కస్ గ్రౌండ్ వరకు భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించనున్నట్లు సునీల్ తెలిపారు. అనంతరం బహిరంగ సభ జరుగుతుందన్నారు.

సెప్టెంబరు 7, 8 తేదీల్లో పద్మనాయక కళ్యాణ మండపంలో రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలోని 33 జిల్లాల నుంచి ఏఐటీయూసీ రాష్ట్ర ప్రతినిధులు మహాసభలకు హాజరవుతారని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ పరిణామాలతో పాటు కార్మికులు, ఉద్యోగుల స్థితిగతులు, ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై మహాసభల్లో విస్తృతంగా చర్చిస్తామన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో చేపట్టాల్సిన పోరాట కార్యక్రమాలపై నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని కడారి సునీల్ కోరారు. కార్యక్రమంలో అనిల్, సదయ్య, రమేష్, కళ్యాణ్, రాకేష్, రామ్మూర్తి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దాడులకు భయపడేది లేదు

- బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ దాడిని ఖండిస్తూ గోదావరిఖనిలో ఆందోళన
- గాంధీభవన్ చిత్రపటానికి నల్లరంగు వేసేందుకు యత్నం.. అడ్డుకున్న పోలీసులు
- ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాడతాం: కందుల సంధ్యారాణి

**పెద్దపల్లి బ్యూరో, సెప్టెంబరు 01 (డీడీ9 వార్త):**

తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారంటూ ఆరోపిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ భిన్నాభిప్రాయాలను చర్చలు, ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా వ్యక్తం చేయాలి తప్ప దాడులు, దౌర్జన్యాలకు పాల్పడటం సరికాదన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడి ప్రజాస్వామ్య విలువలను అవమానించే చర్యగా అభివర్ణించారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి అరెస్టు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ కార్యకర్తలు ఎలాంటి బెదిరింపులకు భయపడరని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం శాంతియుతంగా పోరాటం కొనసాగి




స్తారని స్పష్టం చేశారు. నిరసనలో భాగంగా గాంధీభవన్ చిత్రపటానికి నల్లరంగు వేసి నిరసన తెలిపేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కార్యక్రమాన్ని నిలిపి వేశారు. ఈ సందర్భంగా అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం సరికాదని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సులువ లక్ష్మీనరసయ్య, మహిళా మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు చిలుక భారతి, ఎస్సీ మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మచ్చ విశ్వాస్, జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, అంతర్గాం మండల అధ్యక్షుడు బోడకుంటి సుభాష్, లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణతో పాటు బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అవినీతిపై అవగాహన.. నిజాయతీపై ప్రతిజ్ఞ

- విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఎన్‌టీపీసీ విజిలెన్స్ సదస్సు
- మోసాల నివారణ.. సీవీసీ పోర్టల్‌లో ఫిర్యాదు విధానంపై వివరణ

**పెద్దపల్లి బ్యూరో, సెప్టెంబరు 01 (డీడీ9 వార్త):**

అవినీతి నిర్మూలన, పారదర్శకత, నైతిక విలువలపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో భాగంగా ఎన్‌టీపీసీ విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మూడు నెలలపాటు కొనసాగుతున్న విజిలెన్స్ అవేర్‌నెస్ కార్యక్రమంలో భాగంగా సీఎస్ఆర్ విభాగం సమన్వయంతో ఉద్యోగుల అభివృద్ధి కేంద్రం (ఈడీసీ)లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్‌టీపీసీ విజిలెన్స్ విభాగం ఏజీఎం రాజిత్ కుమార్ గుండా కార్యక్రమానికి నేతృత్వం వహించారు. రోజువారీ



జీవితంలో అప్రమత్తత, మోసాల నివారణ, పారదర్శకత, నిజాయతీ, నైతిక ప్రవర్తన ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసే విధానాన్ని వివరించారు. బాధ్యతాయుతమైన పౌరసమాజ నిర్మాణానికి నిజాయతీ, నైతిక విలువలు ఎంతో కీలకమని ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో నిజాయతీ ప్రతిజ్ఞ చేయించారు. సమాజంలో అవినీతిని నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 120 మంది విద్యార్థులు, 10 మంది ఉపాధ్యాయులు, 20 మంది తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఎన్‌టీపీసీ హెచ్ఆర్ విభాగం డీజీఎం ప్రవీణ్ కె. చౌదరి, డీజీఎం రమ్య జయరాజ్‌తో పాటు సీఎస్ఆర్ విభాగం సభ్యులు పాల్గొన్నారు. విజిలెన్స్, సీఎస్ఆర్ విభాగాల సమన్వయంతో సమాజంలో నిజాయతీ, పారదర్శకత, నైతిక విలువలు, బాధ్యతాయుత పౌరసత్వంపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలను ఎన్‌టీపీసీ కొనసాగిస్తోంది.

# మత్తుపదార్థాలపై ఉక్కుపాదం

- గోదావరిఖని 1 టౌన్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు
- నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌తో దుకాణాలు, పాన్‌షాపులు, నిర్మాణ ప్రాంతాల్లో జల్లెడ
- డ్రగ్స్ రవాణా, విక్రయం, నిల్వ, వినియోగంపై కఠిన చర్యలు: ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి

**పెద్దపల్లి బ్యూరో, సెప్టెంబరు 01 (డీడీ9 వార్త):**

మాదక ద్రవ్యాల నిర్మూలన, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా గోదావరిఖని 1 టౌన్ పోలీసులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు



నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గాంధీచౌక్ పరిధిలో ఈ తనిఖీలు చేపట్టారు.

గోదావరిఖని 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఆఫ్జాలోద్దీన్ ఆధ్వర్యంలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహకారంతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పలు దుకాణాలు, పాన్‌షాపులు, టీ స్టాల్స్, నూతన నిర్మాణ ప్రాంతాలు, యువత ఎక్కువగా గుమిగూడే



ప్రదేశాలతో పాటు అనుమానాస్పద ప్రాంతాలను పరిశీలించారు. మాదక ద్రవ్యాల రవాణా, విక్రయం, నిల్వ, వినియోగం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటమే లక్ష్యంగా తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల రవాణా, విక్రయం, నిల్వ లేదా వినియోగానికి పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు. మాదక ద్రవ్యాల విషయంలో ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. తనిఖీల్లో గోదావరిఖని 1 టౌన్ పోలీస్ సిబ్బందితో పాటు నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# హామీల అమలేది?

- 6 గ్యారెంటీలు.. 420 హామీలపై బీజేపీ సమరం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య విమర్శలు
- కార్పొరేటర్లకు వినతిపత్రాలు.. కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

**పెద్దపల్లి బ్యూరో, సెప్టెంబరు 01 (డీడీ9 వార్త):**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, వివిధ డిక్లరేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. 57వ డివిజన్ కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, 13వ డివిజన్ కార్పొరేటర్ చుక్కల లావణ్య–శ్రీనివాస్, 4వ డివిజన్ కార్పొరేటర్ కాంకనాల మౌనిక–రాజులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సోమారపు లావణ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో అనేకం పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. రైతు, యువత, మహిళా డిక్లరేషన్లను క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యల పరిష్కారంలోనూ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. హామీల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై బీజేపీ ప్రజల తరఫున పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు.



ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఇటీవల బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు నిరసన తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనను నిరసిస్తూ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్, ఉపాధ్యక్షురాలు మాతంగి రేణుక, కార్యదర్శి జక్కుల నరహరి, మండల అధ్యక్షుడు ఐతే పవన్, సీనియర్ నాయకులు దాసరి శ్రీనివాస్, కన్నూరి భాస్కర్, కొమ్మ శ్రీనివాస్‌యాదవ్, అరిగల శ్రావణ్‌యాదవ్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సృజనాశ్రీ, పంగ రవి, మారేపల్లి శ్రీనివాస్, అంకం కుమార్, మెరుగు శ్రీనివాస్, పొట్ల వెంకటేష్, రాజేష్‌నాయక్, బూడిద రమేష్, మల్లయ్య, రామకృష్ణ, మంతిని మహేష్, రొడ్డ శివ తదితరులు పాల్గొన్నారు.

## కెరీర్ గైడెన్స్ తోనే ఉజ్వల భవిష్యత్తు: ప్రొఫెసర్ జాన్ మిల్టన్




**భద్రాచలం, సెప్టెంబరు 1 (డిడి9 వార్త):**

విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకొని, తమ లక్ష్యాలను సాధించేందుకు ఇప్పటి నుంచే కెరీర్ గైడెన్స్‌పై అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారిక విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ వి. రాగ సుమ పర్యవేక్షణలో 'లాంచ్ గర్ల్స్ కెరీర్ రెడీనెస్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు స్వీయ అవగాహన, ఆత్మవిశ్వాసం, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. తమ ఆసక్తులు, సామర్థ్యాలకు తగినట్లుగా సరైన కెరీర్‌ను ఎంచుకోవడం ద్వారా భవిష్యత్తులో మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. మూడు సంవత్సరాల పాటు నిర్వహించే ఈ కెరీర్ గైడెన్స్ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో ఉద్యోగ సాధనకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులు పూర్తిగా అవగాహన చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పలు కెరీర్ అవకాశాలపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అసోసియేట్ లహరి, డాక్టర్ కపిలభారతి, డాక్టర్ నాగ సమీరా, హిమజతో పాటు పలువురు అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు సువర్ణావకాశం

- పోలీస్ ఉద్యోగాల ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం
- కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు ఉచిత శిక్షణ, వసతి
- సిఐ నాగరాజు



**భద్రాచలం, సెప్టెంబర్ 1 ( డిడి9 వార్త)**

భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకుల కోసం పోలీస్ శాఖ కీలక ప్రకటన విడుదల చేసింది. త్వరలో వెలువడనున్న కానిస్టేబుల్, సబ్–ఇన్స్పెక్టర్ ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ పోటీ పరీక్షల నిమిత్తం ఉచిత శిక్షణతో పాటు ఉచిత వసతి సౌకర్యం కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకునే అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను పూర్తి చేసి, సెప్టెంబర్ 3వ తేదీ సాయంత్రం 5:00 గంటలలోపు భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని కోరారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని భద్రాచలం టౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ నాగరాజు విజ్ఞప్తి చేశారు.

## ఫత్తేషాపూర్ లో ఎమ్మార్పీఎస్ కమిటీ ఏర్పాటు

**జనగామ సెప్టెంబర్ 1(డిడి 9వార్త)బ్యూరో**



రఘునాతపల్లి మండల పరిధిలోని ఫత్తేషాపూర్‌లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీని ఏర్పాటు చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గడ్డం ఆనందం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గడ్డం సందీప్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ఉపాధ్యక్షుడిగా కొయ్యడి మధు, అధికార ప్రతినిధిగా శాగా యాదగిరి మేస్త్రీ, కార్యదర్శిగా సందుపట్ల సుధాకర్, సహాయ కార్యదర్శిగా శాగా ఎలెందర్‌ను నియమించారు. కోశాధికారిగా చింతల రాజు, సహాయ కోశాధికారిగా శాగా ప్రభాకర్, సోషల్ మీడియా అధికారిగా గడ్డం అనిల్, ప్రచార కార్యదర్శిగా గడ్డం యాదగిరిని ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా శాగా వెంకటయ్య, చింత పోషయ్య, కన్నాయి యాదగిరి, చింతల బిక్షపతి, గడ్డం పరుశరామ్, చింత ఎల్లయ్య, కన్నాయి మధు, గడ్డం నాగరాజు, శాగా రామాంజనేయులు తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పారా యార్డు రీమోడలింగ్‌కు రూ.125 కోట్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1:** గుజరాత్‌లోని భavnagar పారా రైల్వే యార్డు పునర్వ్యవస్థీకరణ ప్రాజెక్టుకు భారతీయ రైల్వే సుమారు రూ.125 కోట్లు మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టుతో భavnagar టెర్మినస్‌లో రద్దీ తగ్గి, రైళ్ల నిర్వహణ మరింత సులభం కానుంది. పథకంలో నాలుగు లూప్ లైన్లు, ఇంజిన్ రివర్సల్ లైన్, కొత్త హై–లెవల్ ప్లాట్‌ఫాం, ప్లాట్‌ఫాం విస్తరణ, ఫుట్ ఓవర్ బ్రిడ్జి పొడిగింపు, మరో కొత్త ఎఫ్ఓబీ, రెండు రోడ్ అండర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టనున్నారు. యార్డు సామర్థ్యం పెరగడంతో రేక్ నిలుపుదల సమయం తగ్గి, రైళ్ల సమయపాలన మెరుగుపడటంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందనున్నాయని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. కావాలంటే దీనిని ఇంకా 2–3 లైన్ల స్క్రోలింగ్ వార్తగా కూడా ఇస్తాను.

## రెండు ద్విచక్ర వాహనాలపై 3.7 కిలోల గంజాయి పట్టివేత

- పోలీసుల అదుపులో ఇద్దరు వ్యక్తులు, ఇద్దరు బాల నేరస్తులు
- రూ.3.65 లక్షల విలువైన వాహనాలు, సెల్ ఫోన్లు స్వాధీనం



**భద్రాచలం, సెప్టెంబర్ 1 డిడి9 వార్త**

భద్రాచలంలోని కూనవరం రోడ్డులో గల ఇసుక రీచ్ సమీపంలో ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా రెండు ద్విచక్ర వాహనాలపై తరలిస్తున్న 3.7 కిలోల ఎండు గంజాయిని పట్టుకున్నారు. మంగళవారం న్ ఫోర్స్ మెంట్ సీఐ సీహెచ్ . శ్రీనివాస్ , ఎస్ ఐ సీహెచ్ . శ్రీహరిరావు సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో హోండా యాక్టివా స్కూటీ, యమహా ఎంటీ ఆపిలను ఆపి తనిఖీ చేయగా రెండు వాహనాల్లో కలిపి 3.7 కిలోల ఎండు గంజాయి లభించింది. చింతూరు నుంచి ఖమ్మం నగరానికి గంజాయిని తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ఖమ్మం నగరానికి చెందిన కొప్పుల భవజ్ఞ, దాసరి సాత్విక్ తో పాటు ఇద్దరు బాల నేరస్తులను పట్టుకున్నట్లు పేర్కొన్నారు. గంజాయితో పాటు రెండు ద్విచక్ర వాహనాలు, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.3.65 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. పట్టుబడిన నిందితులు, స్వాధీనం చేసుకున్న గంజాయి, వాహనాలు, సెల్ ఫోన్లను తదుపరి విచారణ నిమిత్తం భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ కు అప్పగించారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్ , కానిస్టేబుళ్లు రాజు, వీరబాబు, తిరుపతి, ఉపేందర్ , డ్రైవర్లు సాయి, నవీన్ పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో వ్యక్తికి రెండేళ్ల జైలు శిక్ష, రూ.1,000 జరిమానా

**భద్రాచలం, సెప్టెంబరు 1 (డిడి9 వార్త)**

దొంగతనం కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధిస్తూ భద్రాచలం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు తీర్పు వెలువరించింది. భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ లో నమోదైన సీసీ నంబర్ 30/2024 కేసులో కోడి శేఖర్ అలియాస్ జంపన్నను నిందితుడిగా గుర్తించారు. కేసును విచారించిన జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ వి. శివనాయక్ నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష, రూ.1,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీధర్ , కోర్టు డ్యూటీ ఆఫీసర్ నరసింహారావు సహకరించారు.

## నూతన లైబ్రరీని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



- లైబ్రరీని యువత సద్వినియోగం చేసుకోవాలి
- ఎంతో కష్టపడి సోనాల మండలాన్ని సాధించాం
- చేయి చేయి కలిపి సోనాలను అభివృద్ధి చేసుకుందాం

**ఆదిలాబాద్ జిల్లా, సోనాల మండలం, డిడి 9 వార్తా:-**

సోనాల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పుస్తక పఠన కేంద్రం (లైబ్రరీ) మరియు పోస్ట్ ఆఫీసు భవన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. లైబ్రరీను యువత సద్వినియోగం చేసుకోవాలని, యువత చెడు వ్యాసనాల నుండి కాపాడటానికి లైబ్రరీ ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత లైబ్రరీలో పుస్తకాల ద్వారా జనరల్ నాలెడ్జ్ పొందగలుగుతారని అన్నారు. అనవసరమైన అలవాట్ల నుంచి దూరంగా, లైబ్రరీ లో ఎక్కువ సమయం కేటాయించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, స్థానిక సర్పంచ్ బిందుజా సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ సోనాల పట్టణ అధ్యక్షులు చిన్నయ్య గార్లతో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## హైదరాబాద్ లో చేపట్టిన ధర్నా కార్యక్రమానికి బయలుదేరిన పి ఆర్ టి యూ టి ఎస్

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్/ సోనాల మండలం, డిడి 9 వార్తా:-**

బోథ్. తెలంగాణ రాజధాని హైదరాబాద్ లో పి ఆర్ టి యూ టి ఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యరంలో నిర్వహిస్తున్న ఒకరోజు ధర్నా కార్యక్రమానికి బోథ్ మండల శాఖ సభ్యులు ఉత్సాహంగా బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ టి వి. ప్రసాద్, అధ్యక్షులు మాట్లాడుతూ..... సి ఎం గారు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి...ప్రధాన డిమాండ్లు.... 1.సి పి ఎస్ రద్దు. 2.పి ఆర్ సి ని వెంటనే అమలుపర్చాలి. 3.పెండింగ్ లో ఉన్న ఆరు డి ఎ ,లను విడుదల చేయాలి. 4.హెల్త్ కార్డు సమర్థవంతంగా అమలు పర్చాలి. ధర్నాకి వెళ్లిన వారిలో. ఆర్ టి వి. ప్రసాద్. అధ్యక్షులు. సంగు స్వామి. ప్రధాన కార్యదర్శి. బిక్క గంగయ్య. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు. షరఫొద్దీన్, రవిరాజ్, రావుల మహేందర్,చంద్రకాంత్ బాబు, సాఫుర్,తదితరులు ఉన్నారు.

# రామగుండంలో రాజ్‌ఠాకూర్ జోరు!






- వెయ్యి రోజుల ప్రజాపాలనకు జన జాతర.. 1,500 మందితో భారీ ర్యాలీ
- అభివృద్ధి పనులతో రామగుండం రూపురేఖలు మారుతున్నాయన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్
- రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రూ.900 కోట్లతో వివిధ పనులు

**పెద్దపల్లి బ్యూరో, సెప్టెంబరు 01 (డీడీ9 వార్త):**

వెయ్యి రోజుల ప్రజాపాలన పూర్తయిన సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌కు ఘన స్వాగతం లభించింది. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీకి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ సామాజిక, కార్మిక, వర్తక, వాణిజ్య సంఘాల ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దాదాపు 1,500 మందితో సాగిన ర్యాలీలో పలుచోట్ల ప్రజలు ఎమ్మెల్యేకు పూలమాలలు, శాలువాలతో స్వాగతం పలికారు.

స్థానిక ప్రధాన చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీ రీగల్ షూ మార్ట్ సెంటర్, లక్ష్మీనగర్ టీ జంక్షన్, కళ్యాణ్‌నగర్ చౌరస్తా, సిటీ స్కాన్ సెంటర్, డాక్టర్స్ స్ట్రీట్, ఓల్డ్ అశోక్ సెంటర్ మీదుగా తిరిగి ప్రధాన చౌరస్తాకు చేరుకుంది.

### రూ.900 కోట్లతో అభివృద్ధి పనులు

లక్ష్మీనగర్ టీ జంక్షన్ వద్ద జరిగిన సభలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో రామగుండం నియోజక వర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గంలో దాదాపు రూ.900 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, క్యాత్ ల్యాబ్ ఏర్పాటు, నూతన రేషన్ కార్డుల మంజూరు, సన్నబియ్యం పంపిణీ, ఎస్‌టీపీ, ఆర్‌జీఎఫ్ నిర్మాణాలు, గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అదనపు భవనాల నిర్మాణం, నర్సింగ్ కళాశాల ఏర్పాటు, రహదారుల అభివృద్ధి, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణం తదితర కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారం, మార్గదర్శకత్వంతో రామగుండం నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోందని రాజ్‌ఠాకూర్ అన్నారు. నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని చెప్పారు. ''రామగుండం అభివృద్ధి ఒక్కరి వల్ల సాధ్యమైంది కాదు. ప్రభుత్వం, పార్టీ నాయకులు, కార్యకర్తల కృషితో పాటు ప్రజల సహకారం ఉంది. భవిష్యత్తులో రామగుండాన్ని మరింత అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం'' అని తెలిపారు. రామగుండంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఎమ్మెల్యే ప్రస్తావించారు. ''విమర్శలు చేసే ముందు ఒక్కసారి రామగుండం వీధుల్లో జరుగుతున్న అభివృద్ధిని పరిశీలించాలి. ప్రజల కళ్లముందు కనిపిస్తున్న మార్పే ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం'' అని అన్నారు. ప్రజల ఆశీర్వాదమే బలం వెయ్యి రోజుల ప్రజాపాలనకు మద్దతుగా నిలిచిన ప్రజలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదం, సహకారంతో మరింత సమర్థవంతమైన పాలన అందిస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, అర్హులైన ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. ''కార్యకర్తలే పార్టీకి బలం. కార్యకర్తలకు, రామగుండం ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను'' అని భరోసా ఇచ్చారు. పూలవర్షంతో స్వాగతం ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగుతున్న సమయంలో వివిధ వర్గాల ప్రజలు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. కాపు, ముదిరాజ్, గంగపుత్ర, మాల, మాదిగ సంఘాల ప్రతినిధులు, ఆటో యూనియన్ నాయకులు, బంగారం వ్యాపారులు, క్లోత్ మర్చంట్ యూనియన్ సభ్యులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, మైనారిటీ పెద్దలు, లారీ యజమానుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, రజక సంఘం సభ్యులు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ర్యాలీ సాగుతున్న సమయంలో పలువురు తమ ఇళ్లపై నుంచి పూలు చల్లుతూ స్వాగతం పలికారు. దీంతో ప్రధాన వీధుల్లో కాంగ్రెస్ జెండాలు, నినాదాలతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవికుమార్, జిల్లా నాయకులు దీటి బాలరాజు, కార్పొరేటర్లు , గట్ల రమేష్, నెలికంటి రాము, తాళ్లపెల్లి యుగేందర్, ఎం.ఏ. ఫజల్, ధూళికట్ట సతీష్, సాగి సంతోష్‌రావు, చుక్కల శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, సాంబమూర్తి, మాటూరి సత్యప్రసాద్, కౌటం సతీష్, సిరిశెట్టి సతీష్, వద్దూరి రవి, చిదురాల నాగరాజు, ఎండీ ముస్తఫా సహజ రాజేందర్, కొలని కవితారెడ్డి, బెంద్రం సునీతా రాజిరెడ్డి, కన్నూరి భాగ్యలక్ష్మి శంకర్, కందుల స్వరూప సతీష్ తదితరులు పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్లు, మాజీ మేయర్ జాలి రాజమణి, జిల్లా అధికార ప్రతినిధి సన్నీభాయ్, ఎన్ఎస్‌యూఐ ప్రతినిధులు మెంటం ఉదయ్‌రాజ్, గోదావరిఖని, ఎన్టీపీసీ, రామగుండం, 8వ కాలనీ పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, వర్తక, వ్యాపార సంఘాల ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, స్వచ్ఛంద సంఘాల బాధ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఊకె శిరీష కుటుంబానికి అండగా తెలంగాణ ప్రభుత్వం..

- విషాద సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా..
- ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ.

**మణుగూరు. సెప్టెంబర్ 1(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం చౌటుగూడెం గ్రామానికి చెందిన ఊకె శిరీష హైదరాబాద్‌లోని ప్రైమ్ కేర్ హాస్పిటల్‌లో నర్సుగా విధులు నిర్వహిస్తూ అత్యాచారానికి గురై హత్య చేయబడిన విషయం తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. శిరీష స్వగ్రామమైన చౌటుగూడెంలోని ఆమె నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఓదార్చి, ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు పాయం తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. శిరీషపై జరిగిన దారుణ ఘటనపై ఎమ్మెల్యే తీవ్ర విచారం, ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే హత్యకు గురికావడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం, మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ మాట్లాడుతూ, ఊకె శిరీష కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కుటుంబ పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం నుంచి వారికి అన్ని విధాలుగా అవసరమైన సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ



విషాద సమయంలో కుటుంబాన్ని ఆదుకునేందుకు తమ వంతు సహాయాన్ని అందించడంతో పాటు, ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయాన్ని కూడా అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యేలు, ఈ విషాద సమయంలో కుటుంబానికి అండగా నిలుస్తామని, వారికి అవసరమైన సహాయ సహకారాల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.

# హుజురాబాద్ కరాటే పోటీల్లో మేడారం విద్యార్థినుల సత్తా

## సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ

**తాడ్వాయి డిడి9 వార్త**

హుజురాబాద్‌లో నిర్వహించిన డబ్ల్యూఎఫ్ఎస్‌కేఓ సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో మేడారం పీఎంశ్రీ ఈ స్కూల్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాల్లో అద్భుత ప్రతిభను ప్రదర్శించి పతకాలు, సర్టిఫికెట్లను సాధించారు.

హుజురాబాద్‌లో టైగర్ పంచ్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు బి. బాబురావు మాస్టర్ ఆర్గనైజర్‌గా వ్యవహరించారు. ఈ పోటీల్లో తెలంగాణతో పాటు దక్షిణ భారతదేశంలోని పలువురు కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు. మేడారం పీఎంశ్రీ ఈ స్కూల్ విద్యార్థినులకు సూర్య ఫోటోఖాన్ కరాటే డూ అసోసియేషన్ మాస్టర్ చందా హనుమంతరావు శిక్షణ



అందిస్తున్నారు. అసోసియేషన్ ఫౌండర్, టెక్నికల్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ కరాటే యోగా కోచ్ పాయం సురేష్ మార్గదర్శకత్వంలో విద్యార్థినులు కరాటేలో శిక్షణ పొందుతున్నారు. తాజాగా హుజురాబాద్‌లో జరిగిన కరాటే పోటీల్లో విద్యార్థినులు కటా విభాగంలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పి. ప్రవళిక, ఏ. సిరి చందన, ఏ. సాత్విక, ఎం. రక్షిత తదితర విద్యార్థినులు పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ ను కనబరిచారు. అదేవిధంగా ఏటూరునాగారం పీఎంశ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న దూబే రక్షిత కూడా కరాటే పోటీల్లో పాల్గొని రక్షిత పతకంతో పాటు సర్టిఫికెట్‌ను సాధించింది. మేడారం ప్రాంతానికి చెందిన విద్యార్థినులు దూర ప్రాంతానికి వెళ్లి కరాటే పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినుల ప్రతిభను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థినులకు కరాటేలో శిక్షణ అందిస్తున్న మాస్టర్ చందా హనుమంతరావు, ఫౌండర్ టెక్నికల్ డైరెక్టర్ పాయం సురేష్‌లను పలువురు అభినందించారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో విద్యార్థినులు క్రీడా రంగంలో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.

# బీఆర్ఎస్ పనులకే కొబ్బరికాయలు కొడుతున్నారు

- బోధన్‌లో కాంగ్రెస్‌పై షకీల్ ధ్వజం
- నేడు బోధన్ ధర్నా చౌక్ వద్ద బీఆర్ఎస్ నిరసన

**బోధన్, నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 01(డీడీ9 వార్త) :**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు దాటినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, బోధన్ నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమేర్ ఆరోపించారు. మంగళవారం బోధన్‌లోని తన స్వగృహంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వైఫల్యాలను, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఆయన ఎండగట్టారు. పక్క నియోజకవర్గాలైన నిజామాబాద్‌కు ₹40 కోట్లు, ఆర్మూర్‌కు ₹20 కోట్ల చొప్పున అభివృద్ధి నిధులు కేటాయించినప్పటికీ, బోధన్‌కు మాత్రం ప్రభుత్వం నుంచి తగిన నిధులు రాలేదని షకీల్ ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకే స్థానిక ప్రజాప్రతినిధులు కొబ్బరికాయలు కొడుతూ కాలయాపన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. బోధన్ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణ లోపించిందని, చెత్త సేకరణ క్రమబద్ధంగా జరగకపోవడంతో రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా తయారై పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పట్టణంలోని దాదాపు 3,500 ఇళ్లను 22A (నిషేధిత భూముల) జాబితాలో చేర్చడం వల్ల పేద ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, ఆ జాబితా నుంచి పేర్లు తొలగించే పేరుతో స్థానికంగా అక్రమ వసూళ్లు, వేధింపులు జరుగుతున్నాయని షకీల్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడుతూ.. యూరియా సరఫరాలో యంత్రాంగం విఫలమైందని, ఆన్‌లైన్ పోర్టల్లు సరిగా పనిచేయక రైతులు అల్లలాడుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో జాప్యం కారణంగా పంట దెబ్బ తింటుందనే భయంతో రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోతున్నారని తెలిపారు. ఇటీవల ఊసా మార్ధర్న తదితర గ్రామాల్లో వడగండ్ల వానకు పంటలు దెబ్బతిన్నా బాధితులకు తగిన సహాయం అందలేదని విమర్శించారు. పోలీసు యంత్రాంగాన్ని వాడుకుంటూ ప్రతిపక్ష శ్రేణులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో అధికారంలోకి రాగానే ప్రతి అంశంపైనా విచారణ జరిపి అక్రమాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ, వారు బకాయి పడ్డ హామీల వివరాలతో కూడిన 'బాకీ కార్డుల'ను ప్రదర్శిస్తూ బుధవారం ఉదయం 10 గంటలకు బోధన్ ధర్నా చౌక్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టనున్నట్లు ప్రకటించారు. అనంతరం ప్రతి గ్రామం, వార్డు స్థాయిలో నిరసన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కాంగ్రెస్ అరాచకాలపై బీఆర్ఎస్ శ్రేణులు ధైర్యంగా పోరాడాలని, ఈ ధర్నా కార్యక్రమానికి రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# గడుగు గంగన్న కుటుంబానికి అండగా ఉంటాం. డిసిసిబి చైర్మన్ అడ్డీ బోజారెడ్డి



**ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం( డిడి 9 వార్త)**

తాంసీ మండలం పొన్నారి గ్రామానికి చెందిన. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు.గడుగు గంగన్న యొక్క అన్న. గడుగు భూమన్న. తలమడుగు మండలం ఝరి గ్రామంలో. గత నాలుగు రోజుల క్రిందట అనారోగ్య కారణం వల్ల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి. పరామర్శించి.మృతికి గల కారణాలను. వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని. వారిని ఓదార్చి. వారిలో మనోధైర్యాన్ని నింపి. మీకు మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది ప్రభుత్వ పథకాలు.గడుగు భూమన్న కుటుంబానికి. అందే విధంగా. తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని . డిసిసిబి చైర్మన్ అడ్డి బోజారెడ్డి తెలిపారు. ఆయన వెంట. తాంసీ మాజీ ఎంపీపీ. శ్రీధర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కౌడల సంతోష్. లింగారెడ్డి. కృష్ణారెడ్డి. పిప్పల్ కోటి సర్పంచ్. దాసరి రమేష్. జైతూ పటేల్.మోహన్ రెడ్డి. మాధవ్. సంబు. మనవి లక్ష్మణ్. తదితరులు ఉన్నారు.

# కేసీఆర్ భద్రాచలానికి ఏం చేశారో చెప్పండి..

- ఆ తర్వాత ఎమ్మెల్యేపై మాట్లాడండి..!
- బీఆర్ఎస్ నేతలకు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్ సవాల్
- భద్రాచలం అభివృద్ధిపై మాట్లాడే ముందు గత ప్రభుత్వ హామీలకు లెక్క చెప్పాలని డిమాండ్

**భద్రాచలం, సెప్టెంబర్ 1 (డిడి 9 వార్త)**

భద్రాచలం అభివృద్ధిపై బీఆర్ఎస్ నాయకులు మాట్లాడే ముందు.. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ భద్రాచలానికి ఏం చేశారో ప్రజలకు వివరించాలని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్ డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం భద్రాచలానికి రూ.100 కోట్లు, రూ.1,000 కోట్లు ఇస్తామని పలు సందర్భాల్లో హామీలు ఇచ్చిందని, వాటిలో ఎన్ని అమలయ్యాయో బీఆర్ఎస్ నేతలు ప్రజలకు చెప్పాలని అన్నారు.

మంగళవారం ఆయన మాట్లాడుతూ.. భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామివారి కల్యాణ మహోత్సవానికి సంబంధించి తలంబ్రాలు తీసుకురావడంలోనూ గత ప్రభుత్వ నాయకులు విఫలమయ్యారని విమర్శించారు. అలాంటి వారు నేడు భద్రాచలం అభివృద్ధిపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. "దమ్ము, ధైర్యం ఉంటే ముందుగా కేసీఆర్ భద్రాచలానికి ఏం చేశారో లెక్క చెప్పండి. ఆ తర్వాత ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుపై మాట్లాడండి" అని గాడి విజయ్ సవాల్ చేశారు.

**హామీల అమలుపై సమాధానం చెప్పాలి**

దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని గత ప్రభుత్వం ఇచ్చిన హామీ ఎంతవరకు అమలైందో బీఆర్ఎస్ నాయకులు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందో కూడా ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.

**ప్రజల ఆశీర్వాదంతోనే వెంకట్రావు విజయం**

భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు విజయం బీఆర్ఎస్ పార్టీ దయతో సాధించిందని చెప్పడం వాస్తవాలను వక్రీకరించడమేనని గాడి విజయ్ అన్నారు. ప్రజలతో ఆయనకున్న అనుబంధం, ప్రజా సమస్యలపై చేసిన పోరాటం, సేవాభావం కారణంగానే ప్రజలు ఆయనను ఆదరించారని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌కు ఎదురైన ఎన్నికల ఫలితాలను ఆ పార్టీ నాయకులు ఒకసారి పరిశీలించుకోవాలని సూచించారు. భద్రాచలంలో వెంకట్రావు విజయం సాధించడం వెనుక ఆయన వ్యక్తిగత ప్రజాదరణ, సేవాభావం, ప్రజల నమ్మకమే ప్రధాన కారణమని అన్నారు.




**కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకురండి**

బీఆర్ఎస్ నాయకులకు గాడి విజయ్ మరో సవాల్ విసిరారు. "ముందుగా కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకురండి. ప్రజా సమస్యలపై మాట్లాడించండి. ఆయన పాలనలో ఇచ్చిన హామీలపై ప్రజలకు సమాధానం చెప్పించండి. ఆ తర్వాత భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును విమర్శించండి" అని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలోనే బీఆర్ఎస్ కొనసాగుతున్న నేపథ్యంలో ఆ పార్టీ నేతలు ముందుగా తమ నాయకుడి పాలనపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**ప్రజలు అన్నీ గమనిస్తున్నారు**

భద్రాచలం నియోజకవర్గంలో వాస్తవాలను తెలుసుకోకుండా రాజకీయ విమర్శలు చేయడం బీఆర్ఎస్ నాయకులు మానుకోవాలని గాడి విజయ్ హితవు పలికారు. కేసీఆర్ భద్రాచలానికి ఇచ్చిన హామీలు, చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేసిన కార్యక్రమాల వివరాలను ముందుగా ప్రజల ముందు ఉంచాలని అన్నారు. రాజకీయ విమర్శలతో ప్రజలను మరోసారి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తే భద్రాచలం ప్రజలు తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. ఎవరు ప్రజల కోసం పని చేస్తున్నారో.. ఎవరు పనిచేయలేదో భద్రాచలం ప్రజలకు స్పష్టంగా తెలుసని గాడి విజయ్ అన్నారు.

# హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ శిక్ష

## బోధన్ ఐదో అదనపు జిల్లా కోర్టు తీర్పు

**బోధన్, నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 01(డీడీ9 వార్త) :**



హత్య, దొంగతనం కేసుల్లో నేరం రుజువు కావడంతో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధించినట్లు బోధన్ ఐదో అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డి.వరూధిని మంగళవారం సంచలన తీర్పు వెలువరించారు. పొతంగల్ మండలం జల్లపల్లి ఫారం గ్రామానికి చెందిన నేనావత్ రాములుపై కోటగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య, దొంగతనం ఆరోపణలపై నమోదైన కేసులో విచారణ చేపట్టిన న్యాయమూర్తి బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 258(2) ప్రకారం రాములును దోషిగా నిర్ధారించారు. నిందితుడికి హత్య నేరానికి గాను యావజ్జీవ జైలు శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో మరో ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే దొంగతనం నేరానికిగాను మూడేళ్ల కఠిన జైలు శిక్ష, రూ.500 జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో మరో నెల సాధారణ జైలు శిక్ష పడేశారు. ఈ రెండు శిక్షలు ఏకకాలంలో అమలు అవుతాయని కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గంగారెడ్డి వాదనలు వినిపించగా, రుద్రూర్ సీఐ ఆర్.కృష్ణ కేసు దర్యాప్తు చేపట్టి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసును సమర్థవంతంగా విచారించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన కోటగిరి ఎస్ఐ జి.శ్రీనివాస్ యాదవ్, కోర్టు లైజన్ ఆఫీసర్లు టి.గోవింద్, ప్రభు చరణ్, సిడిఓ జయపాల్, సిఎంఎస్ భాస్కర్‌లతో పాటు పోలీసు అధికారులను పలువురు అభినందించారు.

# ఆచరణాత్మక విద్యతోనే సృజనాత్మకత

**నిర్మల్, సెప్టెంబర్ 1 :** పుస్తక పరిజ్ఞానంతో పాటు ఆచరణాత్మక విద్య అందిస్తే విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. తానూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వందశాతం ఉండాలని, పదో తరగతి పరీక్షలకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలని సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. అంతకుముందు మొగిలి గ్రామంలో పీఏసీఎల్ భూ బాధిత రైతులతో సమావేశమైన కలెక్టర్, బాధితుల వివరాలను సమగ్రంగా సేకరించి నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే భూముల సర్వే నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# 22-A జాబితా నుంచి నిజమైన ప్రైవేట్ ఆస్తులను తొలగించాలి:

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 1** 22-A నిషేధిత ఆస్తుల జాబితాలో పొరపాటున చేరిన నిజమైన ప్రైవేట్ ఆస్తులను తొలగించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి CCLA కమిషనర్ లోకేష్ కుమార్‌ను కోరారు. మంగళవారం సచివాలయంలో ఆయనను కలిసి సంబంధిత సర్వే నంబర్లు, ఆస్తుల వివరాలతో వినతిపత్రం సమర్పించారు. చట్టబద్ధ పత్రాలు ఉన్న ఆస్తులకు న్యాయం చేయాలని కోరగా, పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.

# ఎస్సీ, ఎస్టీ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి: కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 1 :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం, నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి జిల్లా స్థాయి పర్యవేక్షణ, సమీక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో నమోదైన కేసుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, బాధితులకు పునరావాసం కల్పించడంతో పాటు వారి హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

# ముగించిన మావోయిస్టు నాయకురాలు

## అంత్యక్రియలు.పాడి మోసిన దేవుజీ సంజీవ్

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : (డిడి9 వార్త న్యూస్ )**

ఆదిలాబాద్ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాదరావు ఆలియా చంద్రన్న సహసరి మావోయిస్టు పార్టీ అదిలాబాద్ జిల్లా కమిటీ సభ్యురాలు రాడక్క అంత్యక్రియలు మంగళవారం రోజున సొంత గ్రామమైన లింగు గూడలో విప్లవ సంప్రదాయ ప్రకారంగా జరిగాయి. అదిలాబాద్ మండలంలోని పిప్పల్ దారి గ్రామపంచాయతీ పరిధిలోని లింగు గుడా గ్రామంలో జరిగిన అంత్య క్రియలకు పలువురు మాజీ మావోయిస్టు నాయకుల్లో పాటు పలు ప్రజాసంఘాల నాయకులు తో పాటు ఆదివాసులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. గ్రామంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ నాయకులు దేవోజి ,ప్ర,జా గాయకుడు సంజీవ్ మావోయిస్టు పార్టీ నాయకులు మమ్మద్ హుసేన్,, గాజర్ల అశోక్, రాజారెడ్డి,చందు దామోదర్ లతోపాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మురళి అశోక్, విజయ్ సుజాత పద్మక్క సత్వాజీ, తదితరులు పాల్గొన్నారు పౌర హక్కుల సంఘం తెలంగాణ అధ్యక్ష కార్యదర్శులు గడ్డం లక్ష్మణ్ నారాయణ రావులు బంధుమిత్రుల కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు పద్మ కుమారి ,కుమార్ స్వామి గంట సత్యం , మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఆత్రం భుజంగరావు మాజీ ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు సోయం బాపూరావు డిసిసిబి ఆదిలాబాద్ జిల్లా చైర్మన్ అడ్డి భోజరెడ్డి అదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ,శ్రీ శక్తి సోలార్ కంపెనీ చెందిన దయానంద్ సూర్యం ఆత్రం సుగుణ,, ఆసిఫాబాద్ డిసిసి అధ్యకుడు విశ్వ ప్రసాద్,లతోపాటుతదితరులు పాల్గొన్నారు అంతిమ యాత్రకు ముందు రాధక్క విప్లవ ఉద్యమ ప్రస్థానం గురించి కేంద్ర కమిటీ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ క మాజీ కార్యదర్శి దేవ్ జి మాజీ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేణుక మాజీ మావోయిస్టు నాయకురాలు వనజ, ఎస్సీ ఎస్టీ తెలంగాణ కమిటీ సభ్యులు రేణిగుంట ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆసిఫా జిల్లా బీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ ఆదివాసీ నాయకులు మడావిరాజు తదితరులు ప్రసంగించారు అనంతరం సంజీవ్ ఎడ్ల ఆసన్న సమ్మయ్య కళాకారులు విప్లవ గీతాలు పాడుతూ అంతిమయాత్రలను సాగించారు రాధక్క అంతేమ క్రియలో మావోయిస్టు నాయకులు దేవ్జీ సంజీవ్ మురళి అశోక్ రేణిగుంట ప్రవీణ్ తదితరులు పాడిమోశారుభర్త అయినా మాజీ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు చంద్రన్న చే అంత్యక్రియలు నిర్వహించారు. రాజక్క ఇంద్రవెల్లి 1917 జరిగిన కాల్పుల సంఘటనతో నక్సలైట్లు వైపు ఆకర్షితులై 1984 ఏడదిలో తొలి మహిళగా తొలి ఆదివారం నక్సలైట్ల ఉద్యమంలోనికి వెళ్లిపోయి దడ సభరాశి నుండి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కమిటీ జిల్లా కమిటీ సభ్యురాలుగా 2003 వరకు పనిచేసే తెలంగాణ ఉద్యమాన్ని లో పనిచేస్తున్న మావోయిస్టు నాయకులందరినీ పార్టీ ఆదేశం మేరకు దండకారణంలోనికి వెళ్లిన భాగంలో రాధక్క బస్టర్ దండకం వెళ్లి అక్కడ జనతా సర్కార్ ఆదివాసి మహిళా క్రాంతి సంఘాలలో పనిచేస్తూ 2013 ఏడాదిలో గుండె చికిత్స కోసం తెలంగాణకు వస్తున్న ఖమ్మం జిల్లాలోని పాల్వంచ వద్ద కారు బోల్తా పడి పోలీసులకు చిక్కింది పోలీసులు వివిధ కేసులలో అరెస్ట్ చేసి జైలుకు పంపగా నాలుగేళ్లు జైలు జీవితం గడిపిన రాజక్క పై ఉన్న కేసులన్నీ కోర్టు కొట్టి విడుదల అయింది అనంతరం రాదక్క చాలా సొంత గ్రామమైన లింగుగూడలో సాధారణ ఆదివాసి మహిళగా జీవనం సాగిస్తూ ఆదివాసి మహిళ ఉద్యమంలో చురుకుగా పనిచేస్తూ ఆమె మరణం పట్ల ఆదివాసి ఉద్యమానికి ప్రజా ఉద్యమానికి తీరని లోటని మావోయిస్టు కేంద్ర కమిటీ మాజీ కార్యదర్శి దేవజీ ఈ సందర్భంగా ఆమె గురించి ప్రసాదించారు

ప్రస్తావించారు ఆమె భర్త చంద్రన్న చంద్ర కమిటీ మెంబర్ ఉన్న భర్త పేరును వాడకుండా సాధారణ జీవితం గడుపుతూ తుది శ్వాస వరకు విప్లవ ఉద్యమ భావాలను కలిగి ఉండి తాను నమ్మిన సిద్ధాంతాన్ని కట్టుబడి గొప్ప విప్లవ కారిణి అని పేర్కొన్నారు గత ఏడాది నవంబర్లో కేంద్ర కమిటీ సభ్యుడైన చంద్రన్న లొంగిపోయిన తర్వాత రాదక్క తో కలిసి చంద్రన్న రామగుండం లో నివాసం ఉంటున్నారు గత ఆరు నెలలుగా రాదక్క అనారోగ్యానికి గురై వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతుంది నాలుగు రోజుల క్రితం సొంత గ్రామానికి వచ్చిన రాడక్క అనారోగ్యానికి గురి కాగా చంద్రన్న రాడక్క ను వెంటనే అదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు .చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం అసలు బాసిన సంగతి ఇది మంగళవారం రోజున రాడక్క అంత్య క్రియలతో ఒక మహిళ మావోయిస్టు నాయకురాలు అయిన రాధక్క మరణం పట్ల లింగుగూడ గ్రామం తో పాటు పూర్వపు మావోయిస్టు కార్యకర్తలలో ప్రజా సంఘ నాయకులలో తీవ్ర విషాదాన్ని వ్యక్త పరిచారు.

The imprint line should be printed legibly as Printed by Published by BATHULA KUMARA RAJA on behalf of GARUDA, printes at and published at H.No 2-86/1 PLOT NO. 26-SP, SY NO 420 sager highway, ragannaguda village, abdullapur mandal RANGAREDDY , TELANGANA- 502518